జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 5 సంచిక 204 | హైదరాబాద్, మే 16 సోమవారం 2022 | 8 పేజీలు | వెల: 5.00



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523




# కొండెక్కిన కోడి..!

## ఏకంగా 300 దాటేసిన కిలో చికెన్ రేట్..?

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: హైదరాబాద్ నగరంలో ప్రతిరోజు 6లక్షల కిలోల చికెన్ అమ్మకాలు జరుగుతాయి. దేశంలోనే అత్యధిక చికెన్ అమ్మకాలు జరిగే నగరంగా హైదరాబాద్ రికార్డు సృష్టించింది. ఢిల్లిలో 5.5 లక్షల కిలోలు, బెంగళూర్‌లో 5లక్షల కిలోల చికెన్ అమ్మకాలతో తర్వాతి రెండు, మూడవస్థానాలను ఈ నగరాలు ఆక్రమించాయి. పౌల్ట్రి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం హైదరాబాద్ నగరంలో ఒక వ్యక్తి సగటున ఏడాదికి 31 కిలోల చికెన్ తింటుండగా ఇండియా సగటు మాత్రం కేవలం 5 కిలోలు మాత్రమే. ఒక్కసారి ఈ గణాంకాలను పరిశీలిస్తే హైదరాబాద్ నగరవాసులు చికెన్‌ను ఎంత ఇష్టంగా తింటారో అర్థమవుతుంది. అయితే చికెన్ ధరలకు రెక్కలు రావడంతో నగరవాసులు బెంబేలెత్తుతున్నారు. వేసవి కాలంలో చికెన్ ధరలు పెరగడం సర్వసాధారణం. కాని గడిచిన రెండు వారాలుగా మునుపెన్నడూ లేనంతగా చికెన్ ధర రికార్డు స్థాయికి పెరిగింది. నగరంలోని అన్ని మార్కెట్లలో రూ.300 దాటడంతో చికెన్ ప్రియులకు మింగుడు పడటం లేదు. సిద్దిపేటతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కోళ్ల సరఫరా తగ్గడంతో పాటు వినియోగం పెరగడంతో ధరలకు రెక్కలొచ్చాయని వ్యాపారులు అంటున్నారు.

**రూ.500 దాటిన నాటు కోడి చికెన్..**

నాటుకోడి చికెన్ ధర మటన్‌తో పోటీ పడుతోంది. నాటు కోళ్ల లభ్యత నానాటికి తగ్గుతుండంతో ధరలు అమాంతం పెరుగుతున్నాయి. అదిలాబాద్, ఖమ్మం తదితర జిల్లాల నుంచి హైదరాబాద్‌కు నాటుకోళ్లను తెచ్చి అమ్ముతుంటారు. వీటితో పాటు మధ్యప్రదేశ్ నుంచి కడక్‌నాథ్ కోళ్లను తెచ్చి ఇక్కడి ఫారాల్లో పెంచుతున్నారు. ఎండల వల్ల నాటు కోళ్ల సరఫరా తగ్గడంతో హైదరాబాద్ మార్కెట్లో నాటుకోళ్ల ధరలకు రెక్కలొచ్చాయని వ్యాపారులు అంటున్నారు. దీనికి తోడు చాలామంది మాంసం ప్రియులు నాటుకోళ్లను ఇష్టంగా తింటారు. దాంతో డిమాండ్‌కు అనుగుణంగా అమాంతం రేట్లను పెంచుతున్నారు.

**పెరిగిన నిర్వహణ వ్యయం..**

పెట్రోల్, డిజిల్ ధరలు పెరగడంతో నిర్వహణ వ్యయం కూడా భారీగా పెరిగింది. (మిగతా 2లో..)

# బీజేపీ వాళ్ల బతుకంతా అబద్ధాలే..

## వారికో లీడర్ లేడు.. ఆ పార్టీకి చరిత్ర లేదు: కేటీఆర్ ఫైర్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణకు టూరిస్టుల్లా వచ్చి.. అబద్ధాలు చెబుతూ పబ్బం గడుపుకుంటున్నారని బీజేపీ నేతలపై మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన నిన్న జరిగిన బీజేపీ తుక్కుగూడ సభలో ముఖ్యుల ప్రసంగాలపై పాయింట్? టు పాయింట్? అటాక్ చేశారు. ఒక్కో లీడర్ చెప్పిన మాటలన్నీ అబద్ధాలు, అర్ధ సత్యాలేనని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్ర హోంమంత్రి హోదాలో ఉండి తెలంగాణలో మిషన్ భగీరథకు 25వేల కోట్లు ఇచ్చినట్టు అబద్ధాలు చెప్పారని అమిత్‌షాపై ధ్వజమెత్తారు. కేంద్రానికి జీఎస్టీ రూపంలో తెలంగాణ నుంచి 3లక్షల కోట్లు ఇస్తే.. తిరిగి మాకు ఇచ్చింది కేవలం లక్ష కోట్లేనని చెప్పుకొచ్చారు. పేట్రో రేట్లు పెంచి ప్రజల నుంచి అక్రమంగా 26 లక్షల కోట్లు దోపిడీ చేసిన ఈ బీజేపీ ప్రభుత్వానికి జనాలే తగిన గుణపాఠం చెబుతురాన్నారు. వెటకుక్కల్లా ఏజెన్సీలను మీ చెప్పు చేతుల్లో పెట్టుకుని మీ ఇష్టమున్నట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా స్టీరింగ్ బ్రహ్మాండంగా మా చేతుల్లోనే ఉంది.. మీ స్టీరింగ్ సక్కగా చూసుకోవాలని అని చురకలంటించారు కేటీఆర్.కాగా, అప్పుల్లో 28 రాష్ట్రాల్లో 23వ ప్లేసులో తెలంగాణ ఉందని, తెలంగాణ అప్పుల్లో కూరుకుపోయిందని అబద్ధాలు చెప్పడం వారికే చెల్లిందని మండిపడ్డారు మంత్రి కేటీఆర్. తెలంగాణలో అప్పులు చేసి కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి అద్భుతమైన పథకాలు చేపట్టామని, వాటితో ప్రజలు పంటలు పండిస్తూ సంతోషంగా ఉన్నారన్నారు. ఇక మీ ఆటలు ఎన్నో రోజులు సాగవని, హమ్‌దో హమారేదో అన్నట్టు బీజేపీ ప్రభుత్వం తీరు ఉన్నదని సీరియస్ అయ్యారు. బీజేపీకి ఓ నాయకుడు లేడు. ఓ చరిత్ర లేదు అని మండిపడ్డారు.అంతే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దిక్కుమాలిన పరిపాలన చేస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వంపై, ప్రధాని మోడీ అసమర్థ పాలన అంటూ ధ్వజమెత్తారు మంత్రి కేటీర్?. ఈ దిక్కుమాలిన ప్రభుత్వం చేసిన పాపపు పనులతో పేదలు తిండికి నోచుకోలేని పరిస్థితులు వచ్చాయని, హంగర్? మేనేజ్?మెంట్?లో 45 ఏళ్లలో ఎన్నడూ లేని దరిద్రం దేశంలో ఉందని విమర్శలు గుప్పించారు. ఈ నాలాయక్? ప్రధాని చేతలకు ప్రపంచ దేశాలన్ని విస్తుపోయి భారత్? వైపు చూస్తున్నాయని, గత 30 ఏళ్లలో ఎన్నడే లేని విధంగా గ్యాస్? ధర వెయ్యి రూపాయలకు దాటడమే అందుకు కారణమన్నారు కేటీఆర్?.

# ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే ఊరుకోం..

## ఆహార కల్తీకి పాల్పడే వారిపై కఠిన చర్యలు



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: కల్తీలకు పాల్పడి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడేవారిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. కల్తీ ఆహారం విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆహార కల్తీని అడ్డుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందన్నారు. కల్తీ ఆహారంతో ప్రజారోగ్యం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలంలో మధుమేహం, అధిక రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలతోపాటు జీర్ణకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకు దారితీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆహార పదర్థాలు కల్తీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓ వైపు కల్తీ చేసే వారిపై చర్యలు తీసుకుంటూనే మరోవైపు ప్రజల్లో అవగాహన పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అంశంపై ఐపీఎం, ఫుడ్ సేఫ్టీ విభాగం , ప్రయోగశాలల అధికారులతో నెలవారీ సమీక్షను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కల్తీ ఆహారం విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని, ఎక్కడైనా కల్తీ (మిగతా 2లో..)

# టిఎస్ ఆర్టీసీ ఎండీగా దూసుకుపోతోన్న సజ్జనార్

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: టిఎస్ ఆర్టీసీ ఎండీగా సజ్జనార్ వచ్చిన తర్వాత అనూహ్యంగా మార్పులు చోటు చేసుకున్నాయి. సోషల్ మీడియా ద్వారా వెళ్తే ఎంతో పబ్లిసిటీ దక్కుతుందని ఆయన గ్రహించారు. అందుకే పబ్లిసిటీని కొత్తగా ట్రై చేశారు. తమ సంస్థ బస్సుల ఆక్యుపెన్సీ పెంచడం కోసం సజ్జనార్ అనుసరించిన విధానాలు అద్భుతం. తెలంగాణ ఆర్టీసీ వారు కాకుండా మరే రాష్ట్ర ఆ1ర్టీసీ వారు కూడా ఇలా ప్రమోషన్ చేసిన దాఖలాలు లేవు. కోట్లు పెట్టినా రాని పబ్లిసిటీ.. ప్రమోషన్ కాస్త డిఫరెంట్ గా ఆలోచించి సోషల్ మీడియా లో మీమ్స్ ద్వారా ప్రయత్నిస్తే దక్కుతుందని సజ్జనార్ గ్రహించడం నిజంగా అభినందనీయం. ఒక ప్రైవేట్ ట్రావెల్ సంస్థ ప్రముఖ టాలీవుడ్ స్టార్ హీరోకు (మిగతా 2లో..)






## పుతిన్‌కు తీవ్ర అస్వస్థత నిజమే : బ్రిటన్..



పుతిన్ బ్లడ్ క్యాన్సర్ వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలతో అస్వస్థతకు గురైన విషయం నిజమేనని బ్రిటన్‌కు చెందిన మాజీ గూఢచారి ఒకరు స్పష్టం చేశారు. పుతిన్‌కు అత్యంత సన్నిహితుడైన ఓలిగర్ (సంపన్నుడు) పాశ్చాత్య దేశాల వ్యాపార భాగస్వామితో చెప్పిన విషయాన్ని ఆయన ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్‌పై యుద్ధం ఓ పిచ్చిపనిగా ప్రజలు భావిస్తున్నారని ఆ ఓలిగర్ చెప్పినట్లు స్కై న్యూస్ కథనాలు వెల్లడిస్తున్నాయి.

## కేసీఆర్‌పై విరుచుకుపడ్డ బండి సంజయ్



ఖమ్మం, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కేసీఆర్‌ను ఉద్దేశించి తెలంగాణను ఒక మూర్ఖుడు పాలిస్తున్నాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కల్వకుంట్ల రాజ్యాంగం అమలవుతోందని విమర్శించారు. బండి సంజయ్ ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు. పువ్వాడ అజయ్ వేధింపులతోనే సాయి గణేష్ చనిపోయాడని ఆరోపించారు. సాయి గణేష్‌ది ఆత్మహత్య కాదని, టీఆర్ఎస్ హత్యగా అభివర్ణించారు. సాయి గణేష్ మరణ వాంగ్మూలాన్ని అధికారులు ఎందుకు (మిగతా 2లో..)


# అధికారంలోకొస్తే ఈవీఎంలకు స్వస్తి..

## ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ వెల్లడి

ఉదయ్‌పూర్(రాజస్థాన్), ప్రజాపాలన ప్రతినిధి: మూడు రోజులపాటు ''నవ సంకల్ప్ చింతన్ శిబిర్- 2022'' పేరిట రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదికగా మేధోమథన సదస్సు ఆదివారం ముగిసింది. వరుస సంక్షోభాలను ఎదుర్కొంటున్న పార్టీ సమూల ప్రక్షాళనే లక్ష్యంగా చింతన్ శిబిర్‌లో కాంగ్రెస్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కు ఆమోదం తెలిపింది. ఈవీఎంలపై అనుమానాలు ఉన్న నేపథ్యంలో అధికారంలోకి వస్తే ఈవీఎంలకు స్వస్తి పలకాలని ప్రాథమికంగా నిర్ణయించింది.



పేపర్ బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిని ప్రవేశపెట్టాలని తీర్మానించింది. మొత్తం 20 ప్రతిపాదనలకు సీడబ్ల్యూసీ ఆమోదం తెలిపింది. ఇక పార్టీ బలోపేతం దిశగా కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయాలు తీసుకుంది. "ఒక కుటుంబానికి ఒకే టికెట్" విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని ఆమోదించింది. ఒక నాయకుడు ఐదు సంవత్సరాలపాటు మాత్రమే ఒక పదవిలో ఉండాలని తీర్మానించింది. మరొకరు అదే కుటుంబం నుంచి వచ్చేట్లు అయితే కనీసం మూడేళ్లపాటు పార్టీలో పనిచేయాలని నిబంధన విధించింది. 70ఏళ్లు నిండిన తర్వాత ఎన్నికల్లో పోటీ చేయకూడదన్న సూచనపై ఏకాభిప్రాయం కుదరలేదు. రాబోయే కాలంలో యువనాయకత్వాన్ని ముందు పెట్టాలని కాంగ్రెస్ అధిష్టానం దాదాపుగా నిర్ణయించిం ది. పార్టీలో యువతకు 50శాతం భాగస్వామ్యం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. బ్లాక్ స్థాయి నుంచి సీడబ్ల్యూసీ స్థాయి వరకు 50శాతం యువత (మిగతా 2లో..)

## జూన్ 15 నుంచి జన్ జాగరణ్,

### అక్టోబర్ 2 నుంచి 'భారత్ జోడో' యాత్ర.. సోనియాగాంధీ ప్రకటన

"మేము అధిగమిస్తాం, మేము అధిగమిస్తా, మేము అధిగమిస్తాం.. అదే మా సంకల్పం" అని ఉదయ్‌పూర్ చింతన్ శిబిర్‌లో పార్టీ శ్రేణులను ఉత్సాహపరుస్తూ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విస్పష్ట ప్రకటన చేశారు. కాంగ్రెస్‌కు కొత్త ఉషోదయం రానుందని ఉద్ఘాటించారు. పార్టీ బలోపేతం కోసం దేశవ్యాప్తంగా యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. "భారత్ జోడో" యాత్ర పేరుతో గాంధీ జయంతి రోజు అక్టోబర్ 2 నుంచి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేయనున్నట్లు సోనియా ప్రకటించారు. ఈ యాత్రలో పార్టీ నేతలంతా పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో జూన్ 15 నుంచి కాంగ్రెస్ రెండో విడత "జన జాగరణ యాత్ర" ప్రారంభించాలని పార్టీ అధినేత్రి సోనియాగాంధీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆర్థిక సమస్యలను ముఖ్యంగా పెరుగుతున్న నిరుద్యోగం, జీవనోపాధిని నాశనం చేస్తున్న భరించలేని ధరల పెరుగుదలను ఎత్తిచూపుతూ ప్రచారం చేయాలని సూచించారు. "ఒత్తిడిలో ఉన్న సామాజిక సామరస్య బంధాలను పటిష్టం చేసేందుకు, దాడికి గురవుతున్న రాజ్యాంగ పునాది విలువలను కాపాడేందుకు, కోట్లాది మంది ప్రజల రోజువారీ ఆందోళనలను ఎత్తి చూపేందుకు ఈ 'భారత్ జోడో' యాత్ర సాగుతుందన్నారు. దేశవ్యాప్తంగా యాత్రలు నిర్వహించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఉదయ్‌పూర్ చింతన్ శిబిర్‌లో వివిధ కమిటీలు చర్చించి, సూచించిన సంస్కరణల ప్రక్రియను మొదలు పెట్టేందుకు ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు సోనియా ప్రకటించారు. 2024 లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించడంతోపాటు, పార్టీ సంస్థాగతంగా పటిష్ట నిర్మాణం, పార్టీ పదవుల నియామకాలు తదితర అన్ని అంశాలను టాస్క్‌ఫోర్స్ పరిశీలిస్తుందని వివరించారు. రెండు మూడు రోజుల్లో టాస్క్‌ఫోర్స్‌పై ప్రకటన ఉంటుందని పేర్కొన్నారు. "రాజకీయ సమస్యలు, సవాళ్లపై చర్చించడానికి వర్కింగ్ కమిటీ నుంచి ఒక సలహా మండలి ఏర్పాటు చేస్తున్నాం. ఈ సలహా మండలి క్రమం తప్పకుండా సమావేశమై రాజకీయ అంశాలపై పార్టీ ప్రెసిడెంట్‌కు తగిన సూచనలు, సలహాలు ఇస్తుంది. సీనియర్ నేతల అపారమైన అనుభవాన్ని పొందడంలో కూడా ఈ సలహా మండలి సహాయకారిగా ఉంటుంది. సంస్థాగత మార్పులకు సంబంధించిన నివేదిక తక్షణమే అమల్లోకి రావాల్సి ఉంది.

# నేషనల్ పాలిటిక్స్ లో స్పీడ్



హైదరాబాద్, మే 14, :జాతీయ రాజకీయాల విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పీడ్ పెంచినట్లు తెలుస్తోంది. త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల ద్వారా నేషనల్ పాలిటిక్స్ ఎంట్రీకి లైన్ క్లియర్ చేసుకునే ప్రణాళిక రచిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో రాష్ట్ర కోటా కింద మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు వేరు వేరు తేదీల్లో జరగనున్నాయి. ఈ స్థానాలకు పార్టీలో సీనియర్లు, అసంతృప్తులు, సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుని రాజ్యసభ సీటు ఇస్తారని ఇన్నాళ్లు అంతా భావించినా.. కేసీఆర్ మదిలో మాత్రం మరో ఆలోచన ఉందనే ప్రచారం జరుగుతోంది. జాతీయ స్థాయిలో రాజకీయ ప్రత్యామ్నాయాన్ని రూపొందించే క్రమంలో తమ వాణిబాణిని బలంగా వినిపించగలిగే భాషా సామర్థ్యం ఉన్న అభ్యర్థులను కేసీఆర్ వెతికే పనిలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. నేషనల్ పాలిటిక్స్ లో సత్తాచాటాలంటే హిందీ, ఇంగ్లీష్ తప్పని సరి. అయితే ఇంగ్లీష్ రాకపోయినా హిందీలో మేనేజ్ చేద్దామనుకుంటే తెలంగాణ హిందీలో ఉర్దూ పదాల వాడకం అధికంగా ఉంటుంది. అందువల్ల నార్త్ ఇండియన్స్ అర్థం చేసుకోగలిగే భాషా పరిజ్ఞానం అవసరం అని కేసీఆర్ భావిస్తున్నారట. అనర్గళంగా మాట్లాడగలిగే కేసీఆర్ సైతం ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన రైతు నిరసన సభలో హిందీ విషయంలో తడబడ్డారనే విమర్శ వచ్చింది. వీటన్నింటికి చెక్ పెట్టేలా అభ్యర్థుల ఎంపిక ఉండాలనేది కేసీఆర్ ఆలోచనగా తెలుస్తోంది. ఇందు కోసం తెలుగు, ఇంగ్లీష్ తో పాటు హిందీ భాషా పరిజ్ఞానం గల మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు, ఇతర ప్రముఖ నేతల పేర్లు ముఖ్యమంత్రి పరిశీలనలో ఉన్నట్లు పొలిటికల్ కారిడార్ లో చర్చ సాగుతోంది. ప్రస్తుతం వీరిలో నుండి మే 17 లేదా 18వ తేదీన ముగ్గురు అభ్యర్థుల పేర్లను ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మారుతున్న రాజకీయ ప్రాధాన్యతల దృష్ట్యా రాజ్యసభ సీట్లు ఎవరికి దక్కనున్నాయనే అంశంపై టీఆర్ఎస్ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోందట. లెక్కలను బట్టి చూస్తే టీఆర్ఎస్ ఈ మూడు సీట్లను కైవసం చేసుకోవడం ఖాయమే. మరి భాషా పరిజ్ఞానం అంశం ఆధారంగా ఎవరి టికెట్ చేజారిపోతుందో అన్న టెన్షన్ ఆశావాహుల్లో నెలకొందట. మరి చూడాలి కేసీఆర్ పెట్టబోయే లాంగ్వేజ్ టెస్ట్ లో ఎవరు పాసవుతారో!.

## పంచల వేడుకకు విచ్చేసిన బండిసంజయ్




మధిర, ప్రజాపాలన ప్రతినిధి: బీజేపీతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ అత్కూర్ గ్రామంలోబీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు కుమారుల పంచల వేడుకకు విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని బండి సంజయ్ కు ఘనస్వాగతం పలికారు.

## దాన్యం తూకం లో మోసం పై కేటీఆర్ కు ట్వీట్

### వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన సివిల్ సప్లయ్ డిఎం



జన్నారం రూరల్, మే 15, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల కవ్వాల్ లో ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రంలో మూడు కిలోలు ఎక్కువ తూకం వేస్తున్నారని ఆ గ్రామానికి చెందిన తిరుపతి అనే రైతు కెటిఆర్ కు ట్వీట్ చేయడంతో జిల్లా కలెక్టర్ స్పందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లయ్ డీఎం గోపాల్ అదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బస్తాకు మూడు కిలోలు ఎక్కువ తూకం వేస్తున్నారని మంత్రి కేటీఆర్ కు తిరుపతి అనే రైతు ట్వీట్ చేయడం జరిగిందని అయన తెలిపారు. , మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు, ఆయన వెంట సీఈఓ రాజన్న, లారీ కాంట్రాక్టర్ సతీష్ లు ఉన్నారు.

# ఉపాధి ఇస్తున్న తేనెపట్టు



రాజమండ్రి, మే 14, :ఉద్యోగాల కోసం వరుగు తీయకుండా కొందరు ఉన్నచోట స్వయం ఉపాధిని ఎంచుకుని లబ్ధి పొందుతున్నారు. 'తేనెపట్టు'ను స్వయం ఉపాధిగా ఎంచుకుని, మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నారు. తేనెటీగల పెంపకంతో స్వయం ఉపాధి పొందుతున్న వారు రాజానగరం, అనపర్తి, రాజమహేంద్రవరం రూరల్ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నారు. అనపర్తికి చెందిన శ్రీరామరాజు ఎంబీఏ చదివి, నాలుగేళ్ల క్రితమే తేనెటీగల పెంపకానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం పీరా రామచంద్రపురం ప్రధాన కేంద్రంగా చేసుకుని గుంటూరు, రాజవొమ్మంగిల్లో కూడా ఈ యూనిట్లు నిర్వహిస్తున్నారు. 'గోల్డెన్ బీస్' పేరుతో సొంతంగా విక్రయాలు సాగిస్తున్నారు. ఐటీడీఏ, ఉద్యాన శాఖ, డీఆర్‌డీఏలద్వారా ప్రత్యేక ప్రాజెక్టులు చేస్తూ, ఔత్సాహికులకు శిక్షణ కూడా అందిస్తున్నారు. రాజమహేంద్రవరం, రాజానగరం, అనపర్తి పరిసరాల్లో ఇటువంటి ఔత్సాహికులు కనిపిస్తున్నారు. పండ్ల తోటల్లో వీటిని ఏర్పాటు చేయడం వలన పరపరాగ సంపర్కం జరిగి, దిగుబడులు పెరగడానికి దోహపడుతున్నాయని రైతులు కూడా సహకరిస్తున్నారు.

నేషనల్ బీ కీపింగ్ అండ్ హనీ మిషన్ పథకం ద్వారా ప్రభుత్వం కూడా ప్రోత్సాహం అందిస్తోంది. రాజమహేంద్రవరానికి చెందిన నాగరాజు బీఎస్సీ చదివాడు. స్వతహాగా ఫొటోగ్రాఫర్. అప్పుడప్పుడూ రంపచోడవరం, అరకు తదితర ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడ అరకొరగా జరిగే తేనెటీగల పెంపకంపై కాస్తోకూస్తో తెలుసుకున్నాడు. యూట్యూబ్ చానళ్లలో చూసి స్వయం ఉపాధికి అదే సరైన మార్గమని నిర్ణయించుకున్నాడు. గుంటూరులో కొన్ని రోజులు శిక్షణ కూడా తీసుకున్నాడు. వివిధ రకాల పండ్ల తోటలకు నిలయంగా పేరొందిన రాజానగరం మండలం తేనెటీగల పెంపకానికి అనుకూలమని భావించాడు. శ్రీకృష్ణపట్నంలో ఏడాది క్రితం ఐదు పెట్టెలతో తేనెటీగల పెంపకానికి శ్రీకారం చుట్టాడు. ఎంఏ చదివిన స్నేహితుడు నల్లమిల్లి వెంకటేష్(వాసు)ను కూడా కలుపుకొన్నాడు. ఏడాది తిరక్కుండానే వంద పెట్టెల్లో తేనెటీగలను పెంచుతూ తేనె తీసే ప్రక్రియను అభివృద్ధి చేశాడు. శ్రీకృష్ణపట్నంలో మామిడి, జీడిమామిడి, నిమ్మ, నారింజ, పనస, సపోటా, జామ, నేరేడు, సీతాఫలం, తదితర పండ్ల చెట్లు విస్తారంగా ఉంటాయి. తేనె ఉత్పత్తికి అవసరమైన పుప్పొడికి ఇక్కడ కొదవుండదు. తేనెటీగలు ఆయా పూవులపై వాలి, పుప్పొడి నుంచి తేనె సంగ్రహించి, తోటల్లో అమర్చిన పెట్టెల్లో నిక్షిప్తం చేస్తుంటాయి. ఈ ప్రక్రియ ఏడాది పొడవునా జరిగేందుకు అనువైన వాతావరణం ఇక్కడ ఉంది. దీంతో ఇక్కడి నుంచే తేనె సేకరించి విక్రయించడం ప్రారంభించారు. కుటుంబ సభ్యుల సహకారంతో తేనెను ప్రత్యేక యంత్రం (హనీ ఎక్స్‌ట్రాక్టర్) ద్వారా శుద్ధి చేసి, సీసాల్లో ప్యాక్ చేస్తున్నారు. దానికి 'విశిష్ట' పేరు పెట్టి ఉన్నచోటనే అమ్మకాలు సాగిస్తున్నారు. పెట్టెల ద్వారా తేనె సేకరణకు 40 రోజులు పడుతుంది. స్వచ్ఛత, చిక్కదనం కలిగి ఉండటంతో దీని కొనుగోలుకు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తున్నారు. శ్రీకృష్ణపట్నంతో పాటు గుంటూరు జిల్లా జాగర్లమూడిలో కూడా మరో తేనెటీగల పెంపకం యూనిట్‌ను వీరు నిర్వహిస్తున్నారు. కరోనా ప్రభావంతో జనం రోగ నిరోధక శక్తి పెంపుపై దృష్టి పెట్టారు. దీంతో తేనె వాడకంకూడా పెరిగింది. రాజానగరం మండలం రఘుదేవపురంలో నక్కిన కృష్ణ అనే రైతు సుమారు 20 సంవత్సరాల నుంచి తేనెటీగల పెంపకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఇంటర్మీడియెట్ చదివిన ఆయన కుమారుడు శ్రీను ఈ యూనిట్‌ను కొనసాగిస్తున్నారు. దివాన్‌చెరువులో మార్ని గంగరాజు, కానవరంలో నాగేశ్వరరావు, చక్రద్వారబంధంలో కన్నబాబు కూడా దీనిని స్వయం ఉపాధిగా ఎంచుకున్నారు.

## కొండెక్కిన కోడి..!

(మొదటి పేజీ తరువాయి)

మొక్క జొన్న కిలో రూ.20 నుంచి 30కి చేరుకోగా, సోయా రూ.50 నుంచి సెంచరికి చేరువైంది. తవుడు ధర సైతం రెట్టింపయింది. దానికి తోడు కోడి పిల్ల ధర రూ.30 నుంచి 40కి చేరుకోవడంతో పౌల్ట్రి రైతులకు ఇప్పుడున్న ధరలు కూడా గిట్టుబాటు కావడం లేదని తెలుస్తోంది. కోడి కిలోన్నర కావడానికి గరిష్ట ంగా 40 రోజులు పడుతుంది. ఈ సంవత్సరం మార్చి నుంచి ఎండలు తీవ్రంగా ఉండటంతో పిల్ల దశ నుంచి కోడి దశకు ఎదగడానికి 60రోజులు పడుతుందని, ఖర్చులు విపరీతంగా పెరగుతున్నాయని పౌల్ట్రి%ల% వర్గాలు చెబుతున్నారు. దానికి తోడు నీటి వసతులు లేక చాలాచోట్ల కోళ్ల పెంపకాన్ని రైతులు తగ్గించడం కూడా ధరలు పెరగడానికి కారణమని అంటున్నారు.

## అధికారంలోకొస్తే ఈవీఎంలకు స్వస్తి..

(మొదటి పేజీ తరువాయి)

ఉండేలా చర్యలు తీసుకోవాలని సంకల్పించుకుంది. 50శాతం యువత కోటాలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు కూడా చోటు ఉంటుందని స్పష్టం చేసింది. దీంతో పాటు కేరళ తరహాలో పార్టీకి జాతీయ శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కాంగ్రెస్ అధ్యక్షుడికి సహాయపడేందుకు పబ్లిక్ ఇన్‌సైట్, ఎన్నికల నిర్వహణ, జాతీయ స్థాయిలో శిక్షణ అనే విభాగాల ఏర్పాటు, వివిధ కమిటీలు ఏర్పాటు చేయాలని తీర్మానించింది. పార్టీలో ప్రియాంకగాంధీ పాత్రను పెంచడం పై కూడా చర్చ జరిగినట్లు సమాచారం.

## టిఎస్ ఆర్టీసీ ఎండీగా దూసుకు పోతోన్న సజ్జనార్

(మొదటి పేజీ తరువాయి)

కోట్ల పారితోషికం ఇచ్చి పబ్లిసిటీ చేయించుకుంది. కాని అదే స్టార్ హీరో సినిమా ఫోటోను ఉపయోగించి మీమ్స్ ను క్రియేట్ చేసి ఆర్టీసీ వారు అంతకు మించిన పబ్లిసిటీని దక్కించుకున్నారు. నిజంగా ఈ విషయంలో టీఎస్ఆర్టీసీ ట్విట్టర్ టీమ్ ను అభినందించకుండా ఉండలేం. వారి వెనుక ఉన్న సజ్జనార్ ను ఎంతగా అభినందించినా తక్కువే. ఒక ప్రభుత్వ సంస్థకు ఇంత అగ్రసివ్ గా పబ్లిసిటీ చేయడం ఏ రాష్ట్రంలో కూడా జరగడం లేదు. ఏ ఒక్క కొత్త సినిమా వచ్చినా ఏ ప్రత్యేకమైన సంఘటన వైరల్ సంఘటన జరిగినా కూడా దాన్ని ఉపయోగించుకుని ఆర్టీసీ కి పబ్లిసిటీ చేయడం పరిపాటిగా మారింది. ఇది టీఎస్ ఆర్టీసీకి చాలా ఉపయోగ పడుతుంది. అందరూ సజ్జనార్ ని కొనియాడుతున్నారు.

## కేసీఆర్‌పై విరుచుకుపడ్డ బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోలేదని ప్రశ్నించారు. తన దుర్మార్గాలను కప్పిపుచ్చుకునేందుకు పువ్వాడ అజయ్ కమ్మ కులాన్ని అడ్డుపెట్టుకుంటున్నాడని, ఈ విషయాన్ని కమ్మ కులస్థులు గమనించాలన్నారు. తెలంగాణలో శాంతి భద్రతలు కరువయ్యాయని, ఎనిమిదేళ్ల పాలనలో కేసీఆర్ తొంభై శాతం తన ఫాం హౌస్‌లో గడిపారని ఆరోపించారు.

## పెరిగిన మేత ధరలతో కుదేలయిన పౌల్ట్రీ రంగం

కాకినాడ, మే 14, :[illegible] ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని కోళ్ల రైతుల పరిస్థితి. ఎగుమతులకు ఇతర రాష్ట్రాల నుంచి ఎదురవుతున్న పోటీ, పెరిగిన మేత ధరలతో కుదేలైన కోళ్ల పరిశ్రమను మండుతున్న ఎండలు మరింత సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయి. వేడిగాలులకు తాళలేక రోజుకు దాదాపు లక్ష కోళ్లు మృత్యువాత పడుతుండగా, 15 శాతం మేర గుడ్ల ఉత్పత్తి పడిపోయింది. ఆయా కారణాలతో పరిశ్రమకు రోజుకు రూ.2.02 కోట్ల మేర నష్టం వాటిల్లుతున్నట్టు అంచనా. తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని పౌల్ట్రీల్లో గుడ్లు పెట్టే కోళ్లు 1.4 కోట్ల వరకూ ఉండగా, మిగిలిన దశల్లోని కోళ్లు 1.2 కోట్ల వరకూ ఉన్నాయి, సాధారణ పరిస్థితుల్లో రోజుకు 1.10 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. 23 వేల నుంచి 25 వేల వరకూ కోళ్లు చనిపోతుంటాయి. ఆరోగ్యంగా ఉన్న కోళ్లు 40 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రత తట్టుకుంటాయి. అధిక ఉష్ణోగ్రతలకు వేడిగాలులు తోడవడంతో కోళ్ల మరణాలు పెరగడంతో పాటు గుడ్లు ఉత్పత్తి తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక ఎండలతో కోళ్ల మరణాలు మూడు రెట్లు పెరిగినట్టు పౌల్ట్రీ వర్గాలు అంటున్నాయి. జిల్లాలో ప్రస్తుతం రోజుకు 93.5 లక్షల గుడ్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయని రైతులు అంటున్నారు. ఆయా దశల కోళ్లను బట్టి ఒక కోడి చనిపోవడం వలన సగటున సుమారు రూ.150 మేర నష్టపోవాల్సి వస్తోంది. ఈ మేరకు కోళ్ల మరణాల రూపంలో రూ.1.5 కోట్ల నష్టం వాటిల్లుతోంది. ప్రస్తుతం నెక్ ప్రకటిత రైతు ధర రూ.3[illegible] ప్రకారం [illegible] 16[illegible] లక్షల గుడ్ల ఉత్పత్తి తగ్గిపోవడం వలన రైతులకు [illegible]రూ.51.98 లక్షల మేర నష్టపోవాల్సి వస్తోంది. కోళ్ల మరణాలు, గుడ్లు డ్రాపింగ్ రూపాల్లో మూడు జిల్లాల్లోని పౌల్ట్రీ పరిశ్రమకు రోజుకు రూ. 2.02 కోట్ల మేర నష్టం వాటిల్లుతున్నట్టు అంచనా. అధిక ఉష్ణోగ్రతల నుంచి కోళ్లను కాపాడుకునేందుకు ప్రత్యేక సంరక్షణ చర్యలతో నిర్వహణ భారం తడిసి మోపెడవుతోందని రైతులంటున్నారు. వడదెబ్బకు గురి కాకుండా వాటికి ప్రత్యేక మందులు ఇవ్వడం, కోళ్లకు వేడిగాలులు తగలకుండా షెడ్లు చుట్టూ గోనె సంచులు కట్టి, వాటరింగ్ చేయడం, స్ప్రింక్లర్ల ఏర్పాటు తదితర జాగ్రత్తలతో నిర్వహణ భారం పెరిగిపోతోంది. ఇతర రాష్ట్రాల నుంచి ఎదురవుతున్న పోటీతో జిల్లా ఎగుమతులకు డిమాండ్ పడిపోయింది.

మరోపక్క మేత ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. గుడ్డు ధర గిట్టుబాటు కాక ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో అధిక ఎండలతో గుడ్ల డ్రాపింగ్, కోళ్ల మరణాలు పరిశ్రమను మరింత నష్టాల పాలు చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండల తీవ్రత పెరిగిపోవడంతో కోళ్ల మరణాలు నాలుగు రెట్లు పెరిగిపోయాయి. 15 శాతం మేర గుడ్ల ఉత్పత్తి తగ్గిపోయింది. ఆయా కారణాలతో పౌల్ట్రీ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. వడ్డీ రాయితీ, ఎఫ్‌సీఐ నుంచి సబ్సిడీపై మేతలు అందించి పరిశ్రమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

## కరీంనగర్ లో నీటి కష్టాలు



కరీంనగర్, మే 14, :సలే ఎండలతో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న కరీంనగర్ నగర వాసులకు నీటి కష్టాలు చుక్కలు చూపిస్తున్నాయి. నగరంలోని అనేక డివిజన్ లలో ప్రజలు నీటి అవసరాలు తీర్చుకునేందుకు నానా అగచాట్లు పడుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కరీంనగర్ శివారు గ్రామాలు తాగునీటి సమస్యతో సతమతం అవుతున్నాయి. బిల్లులు సకాలంలో చెల్లించడం లేదనే కారణంతో మిషన్ భగీరథ పనులను గుత్తేదారులు నత్తనడకన చేపట్టడంతో జనాలు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. శివారు గ్రామాలను నగరపాలక సంస్థలో విలీనం చేసినప్పటికీ బోర్డులు మారడం తప్ప సేవల్లో మాత్రం ఎలాంటి మార్పులేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అర్బన్ మిషన్ భగీరథ పనుల్లో ఆలస్యం వల్ల తాగునీటితో పాటు ఇతర అవసరాలకు నీళ్లు దొరకని పరిస్థితి నెలకొంది. అసంపూర్తి పైపులైన్లకు తోడు సాంకేతిక సమస్యలు, ఇంటర్ కనెక్షన్లు ఇవ్వకపోవడంతో నీటి సరఫరా జరగడం లేదు. సరస్వతి నగర్, కేఆర్ కాలనీ, చంద్రపురి కాలనీ, విద్యారణ్యపురి, హనుమాన్ నగర్, కోదండ రామాలయం వీధి వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల బాధలను చూసిన స్థానిక కార్పొరేటర్ స్వయంగా సొంతఖర్చుతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. గొంతెండుతున్న శివారు గ్రామాలలో అధికారుల అలసత్వంతో జనం అవస్థలు పడుతున్నారు. విలీన గ్రామాల్లో తాగునీటి సరఫరా కోసం అయిదున్నర కోట్లతో టెండర్లు పిలిచినా గుత్తేదారులు పనులు చేపట్టడం లేదు. నగరపాలక సంస్థకు సకాలంలో పన్నులు చెల్లిస్తున్నా తమకు తగిన సదుపాయాలు అందడం లేదని స్థానికులు వాపోతున్నారు. నీటి సమస్య కారణంగా అద్దెకు కూడా ఎవరూ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు తమ గోడు వెళ్లబోసుకున్నా పట్టించుకున్న పాపానపోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఎండాకాలంలో గొంతెడుతున్న కాలనీల బాధలు చూసైనా అధికారులు త్వరగా మిషన్ భగీరథ పనులు పూర్తిచేసి నీరు సరఫరా చేయాలని కోరుతున్నారు.

# మే 16న జరిగే ఆదివాసి తెగల సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానం




భద్రాద్రి కొత్త గూడెం(ప్రజాపాలన బ్యూరో)ఆదివాసి జాతి కోసం,జాతి చైతన్యం కోసం,జాతి ప్రయోజనాల కోసం,జాతి అస్తిత్వం కోసం 16 మే 2022( సోమవారం) నాడు భద్రాచలంలో నిర్వహించబోతున్న ఆదివాసి పోరాట యోధురాలు" రాణీ దుర్గావతి విగ్రహావిష్కరణ" మరియు " ఆదివాసీ తెగల సాంస్కృతిక సమ్మేళనం"కార్యక్రమం విజవంతం చేయడం కోసం తలపెట్టిన విషయం అందరికి తెలిసిందే.దీనిలో భాగంగా ఇది వరకే జిల్లాలో ముఖ్యమైన కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లా మొత్తం ఆదివాసి ప్రజలు ఈ సాంస్కృతిక సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో మరియు ఆదివాసి ఉద్యోగస్తుల సంక్షేమ మరియు సాంస్కృతిక సంఘం మరియు ఆదివాసి మహిళా చైతన్య శక్తి అదేవిధంగా ఆదివాసి స్టూడెంట్స్ ఫోరం మరియు ఆదివాసి తెగల ఆధ్వర్యంలో ఈ సమ్మేళనం నిర్వహించ బడుతుంది.మే 16 సాయంత్రం 5 గంటల నుండి బ్రిడ్జి సెంటర్ నుండి సాంస్కృతిక శోభ యాత్ర (కొమ్ము నృత్యం,రేలా బృందం, గుస్సాడి నృత్యం, అందెలు, నాయకపోడు నృత్యం,కొండరెడ్ల నృత్యం ఇలా ఆదివాసి తెగల నృత్యాలు జూనియర్ కాలేజి గ్రౌండ్స్ వరకు ఉంటాయి అని ఆ తదుపరి ఆదివాసి పోరాట యోధురాలు వీర వనిత రాణీ దుర్గావతి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది అని తదుపరి సంస్కృతిక కార్యక్రమాలు సమావేశం నిర్వహించటం జరుగుతుంది అని ఈ కార్యక్రమంలో ఆదివాసి రాజకీయ ప్రజా ప్రతినిధులు,ఆదివాసి తెగల ఉద్యమ నాయకులు కార్యకర్తలు అభిమానులు జిల్లా ఆదివాసి ప్రజలు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి పాల్గొంటారు అని ఆదివాసి తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ మరియు ఆధార్ సొసైటీ ప్రతినిధి మెట్ల పాపయ్య గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఆదివాసి సమితి పూనెం కృష్ణ అధ్యక్షులు,పాయం రవి వర్మ కార్యదర్శి,వీరభద్రం సలహాదారు, స్థానిక మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.భద్రాచలం స్థానిక ఆదివాసి ఎమ్మెల్యే పోదేం వీరయ్య గారు ఈ కార్యక్రమ నిర్వహణ భాధ్యతలను తీసుకున్నారు అని అలానే ప్రముఖ ఆదివాసి డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ మరియు వాటి భాధ్యతలను తీసుకున్నారు.అదే విధంగా ఆదివాసి వివిధ శాఖల ఉద్యోగస్తులు వారి వంతు భాధ్యతలను తీసుకున్నారు. అన్ని మండలాలకు కార్యక్రమ ప్రచార కరపత్రాలు పంపిణీ మరియు అందరికీ భాధ్యతలు కేటాయింపు జరిగింది అని ఈ కార్యక్రమంలో ఆదివాసి తెగల సంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకత వుంది అని అలానే ప్రస్తుత ప్రజా ప్రతినిధులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్ లు ఎంపీపీ జడ్పీటీసీలు ఇలా ప్రతి ఒక్క ఆదివాసీ ప్రజాప్రతినిధులకు సంచారం అందిస్తున్నాము అని జాతి అస్తిత్వం కోసం ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని ఈ కార్యక్రమానికి స్థానిక ఆదివాసి మహిళలు సుధారాణి,సులోచన, రమ,పద్మ, మంగవేని తదితరుల ఉద్యోగస్తులు వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు జాతి కోసం పని చేస్తున్నారు అని ఆదిలాబాద్ నుండి భద్రాచలం వరకు ఉన్న అందరూ ప్రతినిదులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు అని ఏఈడబ్ల్యూ సిఏ రాష్ట్ర సాంస్కృతిక శాఖ బాధ్యులు కోండ్రు వీరాస్వామి, కృష్ణయ్య మరియు కార్యక్రమ కోఆర్డినేటర్ కన్నారాజు సోయం,చింపిరయ్యా,వసంత్,ర్ప శ్రీను,రేసు లక్ష్మయ్య,రేసు రాంబాబు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ సొసైటీ డైరెక్టర్



తల్లాడ, మే 15 (ప్రజాపాలన న్యూస): తల్లాడ మండలం పరిధిలో అన్నారుగూడెం గ్రామానికి చెందిన సూదా భాస్కర్ రావు కుమారుడు నరేష్,సునీత వివాహానికి ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ సందర్భంగా, పిల్లాపాపలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్ టిఆర్ఎస్ తల్లాడ పట్టణ యువ నాయకులు జి వి ఆర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ, సాంస్కృతిక మండలీ రథసారథి రసమయి జన్మదిన వేడుకలు

కరీంనగర్,మే 15ప్రజాపాలన ప్రతినిధి : మానకొండూర్ శాసనసభ్యులు,సాంస్కృతికమండలి రథసారథి డాక్టర్ రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో టీ ఆర్ఎస్ ఎల్పీ కార్యదర్శి శ్రీ మాదాడి రమేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మాదాడి భారతి- నరసింహారెడ్డి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాటిపల్లి చంద్రమౌళి, ఎంపీటీసీ ముప్పిడి సంపత్ రెడ్డి ,కరీంనగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావ రాజు, ఉప సర్పంచ్ సుద్దాల రాజేష్, రైతుబంధు కమిటీ కన్వీనర్ చిందం చంద్రమౌళి, శనివారపు యాదగిరి, బాగోతపు తిరుపతి, కరివేద రాజిరెడ్డి, తాటిపల్లి సతీష్ కుమార్, కామళ్ల వేణు, గూడెపు సతీష్, గూడెపు అరుణ్, కవ్వంపల్లి శ్రీనివాస్, పోషాలు మరియు తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న కొండబాల



బోనకల్, మే 15 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోనిరావినూతల గ్రామ టీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గ్రామ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోతు కృష్ణ కుమారుడు రాకేష్ వివాహమునకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అదే గ్రామంలో 11వ వార్డు మెంబర్ భానోత్ బేబీ భర్త నాగేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరగడంతో వారి స్వగృహం నందు వచ్చి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రావినూతల గ్రామ సర్పంచి కొమ్మినేని ఉపేందర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు,రాపల్లి గ్రామ సర్పంచ్ మందడపు తిరుమల రావు, గ్రామ మాజీ సర్పంచ్ షేక్ వజీర్, మృత్య శాఖ జిల్లా అధ్యక్షులు బొమ్మకంటి సైదులు, డివిజన్ నాయకులు షేక్ సైదా,ఆర్ఎంపి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ జె డి మూర్తి, షేక్ జానీ , పరసగాని మల్సూర్ , బానోతు కృష్ణ , భానోత్ వెంకటేశ్వర్లు, బానోతు లాలూ, బోయినపల్లి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల చరిత్ర కలిగిన స్మశాన వాటికపై భూ బకాసురుల కుట్రలు

కరీంనగర్,మే 15 ప్రజాపాలన ప్రతినిధి : ఎన్నో దశాబ్దాల చరిత్ర కలిగిన ఖార్కానగడ్డ స్మశాన వాటిక స్థలం పై భూ బకాసురులు అప్పనంగా కాజేసెందుకు కుట్రలు చేస్తున్నారని,ఎట్టి పరిస్థితుల్లో వారి ఆటలు సాగనివ్వమని దళిత నాయకులు మెండి చంద్రశేఖర్ కార్పొరేటర్ సరిళ్ల ప్రసాద్ లు హెచ్చించారు. ఆదివారం కార్కానగడ్డ స్మశాన వాటిక స్థలం లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దళితుల స్మశాన వాటిక కు సంబంధించిన భూమిని నిర్వీర్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గతంలో కొంతమంది రాజకీయ నాయకుల తప్పిదంతో ఈ భూమి ని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఎట్టి పరిస్థితులలో వారి ఆటలు సాగవని అన్నారు. నగరంలో 50 వేలు కలిగిన దళితుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందని ఈ విషయాన్ని మంత్రి గంగుల కమలాకర్ దృష్టి కి తీసుకెళ్ళి ఈ స్థలంలొ వైకుంఠ ముఖ ద్వారం మరియు శివుని విగ్రహం ఏర్పాటు చేయడానికి తీర్మానం చేసినట్లు వివరించారు. వీలైనంత త్వరలో నగరంలోని పలు దళిత వాడల పెద్దలను, నాయకులను కలుపుకొని ఒక సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యచరణ కు సంబంధించిన వివరాలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమం లో అంబేడ్కర్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనమల్ల సుధీర్ ,దళిత నాయకులు నిజాంపేట్ శ్రీనివాస్ , గొర్రె సంతోశ్,వాసు , గసికంటి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈషా హాస్పిటల్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 15 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈషా హాస్పిటల్ ప్రారంభించడం జరిగింది ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ లో అన్ని సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఐసీయూ స్కానర్స్ ఇతర వైద్య పరికరాలు ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ సంపత్ గౌడ్, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ శర్మ, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ చట్టాన్ని ప్రశ్నిస్తున్న మద్యం మాఫియా



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి మే 15: ఎక్సైజ్ చట్టాన్ని మద్యం మాఫియా ప్రశ్నిస్తుందని సీపీఐ కొడంగల్ మండల కార్యదర్శి శ్యాంసుందర్ బసంత్ అన్నారు. కోడి గుడ్డు వచ్చి కోడిపిల్లను వెక్కిరించిన స్థాయికి ఆబ్కారీశాఖ చేరిందని ఆరోపించారు. ఎక్సైజ్ శాఖకు చట్టం ఉండి మంచి విధానాలు తయారు చేసుకునే అధికారం ఉన్నా అమలు చేసే యంత్రాంగం చేతిలో అది ఆత్మహత్య చేసుకున్నాదని ఆరోపించారు. గతంలో ఆబ్కారీ గుత్తేదారులు చట్టప్రకారం కల్లుసారాయి లు అమ్మలేక వారి ఆస్తిపాస్తులు హరాజ్ పాలయ్యాయన్నారు. ప్రస్తుతం చట్టాన్ని తుంగలో తొక్కి మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు మద్యం మాఫియా పాలకులు అనుసరిస్తున్న చట్ట వ్యతిరేక చర్యల వలన ఆబ్కారీ చట్టం ఆత్మహత్య చేసుకోగా మద్యం మాఫియా కోట్ల సంపాదనకు చేరుకొని ప్రభుత్వాన్ని శాసిస్తుందన్నారు. ఎక్సైజ్ తో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్న ప్రభుత్వాలు...అధికారులు నిపుణులు ప్రభుత్వ ఆదాయం మాఫియాలా ఆదాయం పై విశ్లేషిస్తే తెలుస్తుందన్నారు. ఓ పక్క మద్యపాన నిషేధం దిశగా అడుగులేస్తున్న ఆబ్కారీ విధానాలు అమలులో ఆమడదూరంలో ఉన్నాయన్నారు. ఆబ్కారీ విధానాల వలన ప్రభుత్వానికి లాభంతోపాటు ఎంతోకొంత మద్యం మాఫియా దెబ్బతినేదని చట్టాలు పాలసీలు అమలుతో లాలూచీపడటంతో ఆబ్కారీ చట్టాలపై మద్యం మాఫియా సవాల్ చేస్తుందన్నారు. ఆబ్కారీ చట్టాల అమలుపై సీపీఐ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఇందుకు నిరసనగా సోమవారం కొడంగల్ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తూ బెల్టు షాపులపై దాడి చేస్తామన్నారు. ధర్నాతో అధికారులు మేల్కొనకపోతే తట్టిలేపుతాం అని పేర్కొన్నారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోటా రాంబాబు



బోనకల్ ,మే 15 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామ పడమర తండాకు చెందిన టిఆర్ఎస్ నాయకులు గూగులోతు రాములు కుమార్తె వివాహ శుభకార్యములకు టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, నంద్రు శ్రీను, గుండ్ల రత్నబాబు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి బోనాల జాతరకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





రాయికల్, మే14 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో ఎల్లమ్మ బోనాల జాతరకు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కె. సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, (అమ్మవారి) ఎల్లమ్మ తల్లి గదను పట్టుకొని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భక్తితో నృత్యంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు అశ్విని జాదవ్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సాగరిక శ్రీనివాస్, నందు మల్లేశం, శ్రీనివాస్, వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షుడు రంజిత్, వెంకటేశ్వరరావు, నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ద , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 16, మే 2022

# రణిల్‌తో లంక చక్కబడేనా?

నెల రోజులకుపైగా ఎడతెరిపిలేని నిరసనలతో అట్టుడుకుతున్న శ్రీలంకలో ప్రధానిగా రణిల్ విక్రమసింఘే ఏలుబడి మొదలైంది. తమ కుటుంబ పాలన నిర్వాకానికి, దానివల్ల తలెత్తిన ఆర్థిక సంక్షోభానికి ఆగ్రహోదగ్రులైన జనం వీధుల్లో విరుచుకుపడినా అధ్యక్షుడు గొటబయ రాజపక్స ధోరణిలో అవగింజంతైనా మార్పు రాలేదని రణిల్ నియామకంతో రుజువైంది. గత నెల 9న ప్రారంభమైన ఉద్యమం ప్రభుత్వం ముందుంచిన ఏకైక డిమాండ్ రాజపక్స కుటుంబీకులు గద్దె దిగాలన్నదే. కానీ రణిల్ ఆగమనం ఆ స్ఫూర్తికి విరుద్ధమైంది. రాజపక్స కుటుంబీకులతో ఆయన వర్తమాన సంబంధబాంధవ్యాలు ఎటువంటివో ప్రజలకు తెలుసు.దేశాన్ని తాజా సంక్షోభంనుంచి కాపాడాలన్న చిత్తశుద్ధే గొటబయకు ఉంటే రణిల్ జోలికి పోకుండా విపక్ష ఎస్‌జేబీ నేత సజిత్ ప్రేమదాసను ఒప్పించే ప్రయత్నం చేసేవారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం అందినప్పుడు సజిత్ షరతు విధించిన మాట వాస్తవం. గొటబయ ఈనెల 15 లోగా అధ్యక్ష పదవినుంచి వైదొలగుతా నంటేనే అందుకు అంగీకరిస్తానన్నారు. ఆ విషయంలో ఆయనకు నచ్చజెప్పవలసి ఉండగా, ఈ సాకుతో రణిల్‌ను ఎంచుకోవడం గొటబయ కుయుక్తికి అద్దం పడుతుంది. లంక చల్లబడుతుందనీ, మళ్లీ తమ పరివారానికి గత వైభవం దక్కుతుందనీ ఆయన కలలు కంటున్నట్టు కనిపిస్తోంది. తెరవెనక ఎత్తుగడల్లో రణిల్ ఆరితేరి ఉండొచ్చు. కానీ జనంలో విశ్వసనీయత శూన్యం. రెండేళ్ల నాడు జరిగిన పార్లమెంటు ఎన్నికలే ఇందుకు సాక్ష్యం. రణిల్ పోకడలను సహించలేని నేతలంతా ఆ ఎన్నికలకు ముందు పార్టీని విడిచి కొత్త పార్టీ సామగి జన బలవేగయ(ఎస్‌జేబీ) స్థాపించడంతో ఆయన పార్టీ యునైటెడ్ నేషనల్ పార్టీ(యూఎన్‌పీ) పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. రణిల్ సైతం ఓటమి పాలు కాగా, పార్టీలకు వచ్చిన ఓట్ల దామాషా ప్రాతిపదికన ఎంపీలను నామినేట్ చేసే 'నేషనల్ లిస్టు' పుణ్యమా అని ఆయన ఒక్కడూ ఎంపీ కాగలిగారు.225 మంది ఎంపీలుండే పార్లమెంటులో యూఎన్‌పీ తరఫున ఆయన 'ఏక్ నిరంజన్'. అందుకే ప్రధాని పదవి ఇవ్వజూపితే తీసుకోబోనని పక్షం క్రితం ఆయన గంభీరంగా చెప్పారు. ఇంతలోనే వ్రతభంగానికి పాల్పడ్డారు. గతంలో ఆయన అయిదుసార్లు ప్రధానిగా చేశారు. కానీ ఎప్పుడూ పూర్తికాలం ఉండలేకపోయారు. లంక రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుడు ఎవరినైనా ప్రధాని పదవిలో కూర్చోబెట్టవచ్చు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది అనైతికమన్న ఆలోచనే గొటబయకు లేకుండా పోయింది. లంక ఆర్థిక వ్యవస్థ మళ్లీ గాడిలో పడాలంటే అందరికీ ఆమోదయోగ్యమైన జాతీయ ప్రభుత్వం ఏర్పడాలి.అప్పుడు మాత్రమే దానికి ఇంటా బయటా అంతో ఇంతో విశ్వసనీయత కలుగుతుంది. రుణాలు లభిస్తాయి. ఇంధనం, నిత్యావసర సరుకుల దిగుమతులు పుంజుకుంటాయి. సాధారణ పరిస్థితులు ఏర్పడితే లంకకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న పర్యాటక రంగం పట్టాలెక్కుతుంది. శ్రీలంక రూపాయి కొద్దో గొప్పో కోలుకుంటుంది. దేశ క్షేమాన్ని కాంక్షించే రాజనీతిజ్ఞతే ఉంటే గొటబయ ఆ పని చేసేవారు. కానీ అందుకు భిన్నంగా తన చెప్పుచేతల్లో ఉండే నేతను ప్రధానిగా నియమించి భవిష్యత్తులో తనకూ, తన పరివారానికీ ముప్పు కలగకుండా ముందుజాగ్రత్త పడ్డారు. గొటబయ ఎత్తులు ఫలిస్తాయా? ఇప్పుడున్న పరిస్థితుల్లో అది జరగడం కల్ల. ప్రస్తుత ఉద్యమం ఎప్పుడో సంప్రదాయ రాజకీయ నేతల చేతులు దాటిపోయింది. అందుకే ఉద్యమకారులపై లాఠీచార్జిలతో మొదలుపెట్టి కాల్పుల వరకూ పోయినా... కరడుగట్టిన నేరగాళ్లను జైళ్లనుంచి విడుదల చేయించి వారితో ఉద్యమ నేతలను హతమార్చాలని చూసినా జనం ఎక్కడా బెదరలేదు. సరిగదా అప్పటివరకూ ఎంతో శాంతియుతంగా సాగిన ఉద్యమం ఉగ్రరూపం దాల్చింది. నేర గాళ్లను ఉద్యమకారులు దొరకబుచ్చుకుని దేహశుద్ధి చేసి, వారిని చెత్త తీసుకెళ్లే బళ్లలో ఊరేగించారు. అధికారిక నివాసాలకు నిప్పు పెట్టారు.రివాల్వర్‌తో కాల్పులు జరిపి తప్పించుకోవాలని చూసిన అధికార పార్టీ ఎంపీని తరిమి తరిమికొట్టారు. చివరకు ఆయన ప్రాణాలు తీసుకున్నాడని మొదట వార్తలు రాగా, అది హత్య అని తాజాగా పోలీసులంటున్నారు. గొటబయ కుటుంబీకులను ఏమాత్రం జనం సహించడంలేదు. అందుకే వారు ఒక్కొక్కరే పదవులనుంచి వైదొలగక తప్పలేదు. చివరకు గత సోమవారం గొటబయ సోదరుడు, ప్రధాని మహిందా రాజపక్స సైతం రాజీనామా చేయవలసి వచ్చింది. కళ్లముందు సాగుతున్న ఈ పరిణామాలు గొటబయకు తెలియవనుకోలేం. అయినా ఆయనలో ఏదో దింపుడు కళ్లం ఆశ ఉన్నట్టు కనబడుతోంది.దేశం దివాలా తీసి, ప్రజానీకమంతా పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో గొటబయ తప్పుకోవడం, తమ పాలనలో జరిగిన అక్రమాలపై, కుంభకోణాలపై విచారణకు సిద్ధపడటం ఒక్కటే మార్గం. మెజారిటీ వర్గ ప్రజలను కృత్రిమ ఆధిక్యతా భావనలో ముంచి, వాస్తవ స్థితిగతులనుంచి వారి దృష్టి మరల్చి పౌరుల్లో పరస్పర విద్వేషాలను పెంచి పోషించిన ఘనులు రాజపక్స సోదరులు. ఆ రాజకీయపుటెత్తుగడలే వర్తమాన పెను సంక్షోభానికి మూల కారణం. ఇలాంటి నేతలు ఇంకా పదవుల్లో కొనసాగడం లేదా వారికి అధికారిక అండదండలు లభించడం దేశ భవిష్యత్తుకు మరింత చేటు కలిగిస్తుంది. రాజకీయ సుస్థిరత ఏర్పడి, సాధారణ స్థితిగతులు సాధ్యపడాలంటే రాజపక్సేల ప్రత్యక్ష, పరోక్ష ప్రమేయంలేని ప్రభుత్వం ఏర్పడటం అత్యవసరం. ఆ దిశగా అడుగులు పడటమే వర్తమాన సంక్షోభానికి విరుగుడు.

# స్వేచ్ఛా లోకంలో తొలి అడుగులు



సంస్కృతంలో ప్రారంభ దశనుండి కళాశాల స్థాయి వరకు విద్యాబోధన ఉన్నా స్థానికంగా పాఠశాల అనడమే అలవాటు. పాఠశాల స్వరూప, స్వభావాలు, విధి విధానాలు ప్రత్యేక పద్ధతిలో ఉంటాయి. ప్రారంభ దశనుండి పాఠశాల విద్యార్థులంతా తెలంగాణ ప్రాంతానికి సంబంధించినవారే. అక్కడ చదువుకున్న కొందరు అక్కడే అధ్యాపకులైన సందర్భాలు చాలా ఉన్నాయి. ఉన్నంతలో వసతి, భోజనం అక్కడే. రామానుజకూటం, శంకరమఠం అని రెండు భోజనశాలలు. ఒకటి శ్రీవైష్ణవులకు, రెండవది స్మార్తబ్రాహ్మణులకు. 1950ల చివరి సంవత్సరాలలో గాని పాఠశాలలో బ్రాహ్మణేతరులు చేరడం ప్రారంభం కాలేదు. మా ఇల్లు సీతారాంబాగ్ ప్రాంగణంలోనే గనుక మా యింట్లోనే భోజనం చేసేవాణ్ణి. అదీగాక మా వాళ్లు తెలుగు వైష్ణవులతో కలిసి భోజనం చేయడం ఉండదు.ఉదయం పదకొండు గంటల సమయానికి భోజనాలు పూర్తి. పదకొండు గంటలకు విద్యార్థులందరూ పొడుగాటి హాల్లో ఒక వైపు చేరేవారు. మరోవైపు అధ్యాపకులు. ప్రిన్సిపాల్ స్వామిగారు ఇంట్లో ఆరాధనాదికాలు ముగించుకొని సమయానికి వచ్చేవారు. విద్యార్థులకు ఎదురుగా అధ్యాపకుల వైపు హయగ్రీవస్వామి రేఖాచిత్రం. కాస్త ఎడంగా పెద్ద బంగారు రంగు ఫ్రేంలో నిటారుగా నిల్చున్న నిజాం నవాబు ఉస్మాన్ అలీఖాన్ చిత్రం. ఆధికారికంగా అంగీకరించిన చిత్రం. తరువాత 1952 లోనో 53లోనో చనిపోయిన పాఠశాల పోషకుడు ఎన్.కె. రావు స్వచ్ఛమైన ఫొటో, 'ప్రాతర్నమామి' అని ప్రార్థన మొదలయ్యేది. ప్రార్థన కాగానే సాష్టాంగ ప్రణామాలు. అవి హయగ్రీవుడు, గురువులతో నిజాం నవాబుకి కూడా చేరేవి. తరువాత ఉపస్థితి. ఒక సీనియర్ విద్యార్థి విద్యార్థుల పేర్లను తరగతుల వారీగా చదివేవాడు. విద్యార్థులు 'అహమస్మి' అనో 'ఉపస్థితో?స్మి' అనో స్పందించేవారు. ప్రార్థన కూటమి తరువాత ఒక్కొక్కసారి స్వామిగారికి ఏదైనా విషయం జ్ఞాపకం వస్తేనో, ఎవరైనా ఒక విద్యార్థిని మందలించాలంటేనో గట్టిగా తుంపరులు పడేటట్టుగా చీవాట్లు పెట్టేవారు. ఆ కేకలు చాలా దూరం వినవచ్చేవి. ప్రార్థన కూటమి ముగిసిన తరువాత విద్యార్థులు తమతమ తరగతులకు వెళ్లేవారు. స్వామిగారు ఇంటికి వెళ్లి భోజనం చేసి ఒక గంట తరువాత వచ్చేవారు.నేను 1960లలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న కాలంలో వృత్తి నిర్వహణతో పాటు ప్రవృత్తి రెండు రకాలుగా సాగింది. మొదటిది తెరిచిన ప్రపంచంలోకి, మానసికమైన అడ్డంకులు లేని స్వేచ్ఛాలోకంలోకి ప్రవేశం. వ్యక్తిగత స్వేచ్ఛతోపాటు విషయ పరిజ్ఞానం, విస్తృతి ఏర్పడినకాలం. రెండవది వృత్తిపరమైన అవకాశాల దృష్ట్యా విద్యాయోగ్యతలను పెంచుకోవడం. ఈ విషయంలో ఏ సంవత్సరమూ వృథా పోనివ్వలేదు. దశాబ్దం చివర పరిషత్తు ప్రాచ్యకళాశాలలో చేరాను. ఈ అంశం పూర్తిగా వ్యక్తిగతమైనది. ప్రస్తుతం మొదటి అంశం పైననే దృష్టి కేంద్రీకరిస్తాను. సంస్కృత పాఠశాల లేదా కళాశాలలో చదువుతున్న కాలంలో సీనియర్ విద్యార్థులతో, సహాధ్యాయిలతో సభలకు, సమావేశాలకు వెళ్తుండేవాణ్ణి. తదనంతరం సహచర స్వభావం మారింది. కొత్తమిత్రులు ఏర్పడ్డారు. ఆహార్యం మారింది. లుంగీ, నామాలు, జుట్టు పోయి పాంటు, షర్టు, క్రాపు వచ్చాయి. సీతారాంబాగ్‌లోనే ఉండే రాఘవతో మైత్రి ఏర్పడింది. అప్పుడాయన బషీర్బాగ్‌లో ఉండే ఒక ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తుండేవాడు. తరువాత ఏవో ఉద్యోగాలు మారాడు. నేను సంస్కృత పాఠశాలలో చదువుతున్న తొలి రోజులలోనే అప్పుడప్పుడు కలుసుకొనేవాళ్లం. అప్పుడాయన స్కూల్లో చదువుతున్నాడు. ఎక్కువగా సినిమా విషయాలు ముచ్చటించుకొనేవాళ్లం. అప్పుడు ఆయన ఫిల్మ్ ఫేర్ పత్రిక తెప్పించేవాడు. ప్రత్యేకంగా అందుకోసం కూడా ఆయన దగ్గరకు వెళ్లేవాణ్ణి. రాజ్‌కపూర్ కుటుంబం అంటే ఆయనకు చాలా అభిమానం. ఆవారా చిత్రాన్ని ఎన్నోసార్లు చూశాడు. రాఘవే ఆ తరువాత జ్వాలాముఖి.ఆ రోజులలో నేను, రాఘవ ఎక్కడ సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నా ఆహ్వానం ఉన్నా లేకపోయినా చొచ్చుకొనిపోయే వాళ్లం. విఐపిల కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు కూడా అలాగే వెళ్లేవాళ్లం. 1964లో కావాలె రాష్ట్రపతి రాధాకృష్ణ దక్షిణాది నివాసం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో విడిదిచేసి ఉన్నాడు. ఆ సమయంలో ప్రధాని జవహర్ లాల్ ఆరోగ్యం క్షీణిస్తూ ఉండింది. హైదరాబాద్ వచ్చి రాష్ట్రపతి నిలయంలో విశ్రాంతి తీసుకోవలసిందిగా రాధాకృష్ణ నెహ్రూని ఆహ్వానించాడు. ఆ సందర్భంగా రవీంద్రభారతిలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశాడు. ఆహ్వానాలున్న కొంతమంది ప్రముఖులు వెళ్తూ ఉండగా వాళ్లతోపాటు మేమూ ప్రవేశించాం. ఆ రోజు సంపత్కుమార బృందం కాళిదాసు అభిజ్ఞాన శకుంతల నాటకాన్ని సంస్కృతంలో ప్రదర్శించింది. రాధాకృష్ణ, నెహ్రూలను దగ్గరగా చూడడమే కాకుండా అరుదైన నాటక ప్రదర్శనను కూడా తిలకించాం.మేము ఆ రోజులలో ఆసక్తితో చర్చించుకునే విషయాలు పత్రికలు, రాజకీయాలు. బొంబాయి నుంచి వచ్చే ఇంగ్లీషు వారపత్రిక 'బ్లిట్జ్' యువతరాన్ని ఎక్కువగా ప్రభావితం చేసింది. పత్రిక సంపాదకుడు కరాంజియా ఒక హీరో, ప్రముఖ దర్శకుడు, రచయిత కె.ఎ. అబ్బాస్ చివరిపేజీ రాసేవాడు. ఉద్యోగ బాధ్యతల తరువాత మిత్రులం అబిడ్స్ హెడ్ పోస్టాఫీసు ముందు పత్రికల దుకాణాల దగ్గర చేరే వాళ్లం. ఢిల్లీ నుంచి, బొంబాయి నుంచి వచ్చే ఇంగ్లీషు దినపత్రికలు హిందుస్తాన్ టైమ్స్, టైమ్స్ అఫ్ ఇండియా, స్టేట్స్‌మన్ పత్రికలను తిరగేసే వాళ్లం. రాజకీయాలు మాట్లాడుకొనేవాళ్లం. మేము ఎక్కువగా చదివేది స్టేట్స్‌మన్ పత్రిక. ఆ రోజులలోనే ఢిల్లీనుంచి వామపక్ష భావాలను సమర్థించే 'పేట్రియాట్' దినపత్రిక ప్రారంభం అయింది. చాలాకాలం ఆ పత్రికకు నేను నిత్యపాఠకుణ్ణి.ఆబిడ్స్‌లో జమ్రుద్ మహల్ థియేటర్ ఎదురుగా ఓరియంట్ హోటల్ ఆలోచనాపరుల చర్చలకు కేంద్రంగా ఉండేది. ఇప్పుడది పెద్ద వాణిజ్య సముదాయంగా మారింది. జమ్రుద్ మహల్ టాకీసు కూడా లేదనుకుంటాను. కవులు, ఎక్కువగా ఉర్దూ హిందీ కవులు, కళాకారులు రాజకీయ చింతకులు అక్కడ చేరేవాళ్లు. ప్రసిద్ధ కమ్యూనిస్టు నాయకుడు, ఉర్దూ కవి మక్దుం మొహియుద్దీన్ అక్కడికి వస్తుండేవాడని విన్నాను. ప్రసిద్ధ చిత్రకారుడు ఎమ్.ఎఫ్. హుస్సేన్‌ని అక్కడ చూచిన జ్ఞాపకం. ఓరియంట్ హోటల్ ఒక విశాలప్రాంగణంగా ఉండేది. ముందు అంతా ఖాళీ స్థలం... దిగంబరకవులు అవతరించక ముందు దానికి పూర్వరంగంగా చర్చలు, ప్రణాళికారచన అక్కడే జరిగాయి. అమెరికా వెళ్లకముందు హైదరాబాదులో ఉన్నప్పుడు వెల్చేరు నారాయణరావు దిగంబరకవులను కలవడానికి వస్తుండేవాడు. వరవరరావుని కూడా ఒకటి రెండు సార్లు అక్కడికి రావడం చూచాను....కేవల కుటుంబ పరిధి నుంచి స్వేచ్ఛాలోకంలోకి ప్రవేశించిన తరువాత చాలా కాలానికి పెళ్లిని గురించిన ఆలోచన వచ్చింది. అయితే మా వర్గానికి సంబంధించిన పరిధిలో మాత్రం కాదని స్పష్టత ఉంది. నాకు పరిమితమైన మిత్రవర్గం ఉంది కాని వారి కుటుంబాలతో సంబంధం లేదు. అమ్మాయిలతో పరిచయం చేసుకోగలిగిన నేపథ్యం కాదు నాది. బ్రాహ్మణేతర తెలుగు అమ్మాయి, అందునా తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన అమ్మాయి సహచరి కావాలనే ఆలోచన ఉండేది.నాకున్న పరిధిలో నా ఆలోచనలు సాకారం కావడం సాధ్యమయ్యేపని కాదని తెలుసు. ఒకరిద్దరు మిత్రులు తమ కుటుంబ పరిధిలోనే కొన్ని సూచనలు చేశారు. అనుకోకుండా చెరబండరాజు, ఆయన సహాధ్యాపకుల ద్వారా సహచారి కానున్న అమ్మాయి పరిచయమైంది. ఆమె కుటుంబ సభ్యులలో, మిత్రులలో అభ్యుదయ భావాలు కలవాళ్ల, సాహిత్యసంబంధం ఉన్నవాళ్లు కొందరున్నారు, మాట్లాడుకున్నాం. తెలంగాణ ప్రజాసమితి ప్రారంభంలో జరిగిన నాలుగైదు రోజులలో మిత్రుల మధ్య మా సాహచర్య స్థిరీకరణ జరిగింది. తాపీ ధర్మారావు, దేవులపల్లి రామానుజరావు పెద్దలుగా వచ్చారు. కట్టుబట్టలతో వచ్చాం. మా కుటుంబాలతో సంబంధం లేకుండా కలిశాం. సహచరి తెడ్లపల్లి ఊర్మిళాదేవి. ఉమ్మడి మహబూబునగర్ జిల్లాలోని వంగూరు ఆమె గ్రామం. మొదటి రెండు రోజులు నిఖిలేశ్వర్ ఇంట్లో కాపురం. తరువాత వరుసగా అద్దె ఇళ్లల్లో, పెళ్లి అయిన వారం పదిరోజులకు ఊళ్లో ఒక సభ ఏర్పాటు చేశారు.

# మొబైల్ ఫోన్లు కొంప ముంచుతున్నాయి!

యుద్ధంలో బాంబులు వేసుకోవడం మామూలే. ఆ బాంబులు ఎక్కడ వేయాలో నిర్ణయించడానికి రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో సెల్‌ఫోన్ లను వాడుతున్నారంటే ఎవరికీ వింతగా తోచడం లేదు. అవి అధునాతనమయిన స్మార్ట్ ఫోన్‌లయినాబీ కేవలం కాల్స్, మెసేజ్‌లు మాత్రమే పంపగల సింపుల్ ఫోన్‌లయినా సైనికులందరికీ అందుబాటులో ఉండి సాయం చేస్తున్నాయి. ఇరుపక్షాల వారు ఎదుటివారి కదలికలను, స్థావరాలను గుర్తించడానికి ఈ ఫోన్‌లు సాయపడుతున్నాయి.మొబైల్ ఫోన్‌లు అన్నీ దగ్గరలోని కమ్యూనికేషన్ టవర్‌కు సంకేతాలు పంపుతుంటాయి. వాటి ఆధారంగానే కాల్స్, మెసేజెస్ వీలవుతాయి. ఈ మధ్యన ఈ సంకేతాల ఆధారంగా నేరస్థులను, ఇతరులను అనుసరించి ఆరా తీయడం మామూలయింది. మూడు టవర్ల నుంచి సంకేతాలను 'ట్రయాంగులేషన్' అనే పద్ధతిలో విశ్లేషిస్తే, వాటిని పంపిన ఫోన్ ఉన్న స్థలం తెలిసిపోతుంది. దీంతో రష్యా-ఉక్రెయిన్ సైన్యాలు దీన్ని అనువుగా వాడుకుని శత్రుపక్షం ఆచూకీ సులభంగా తెలుసుకుంటున్నాయి. 'ఇదేదో, ఇదుగో నేను నీ లక్ష్యాన్ని' అని వీపు మీద బొమ్మ గీసుకుని తిరుగుతున్నట్లుయిందని అంటారు యూకేలోని నర్రె విశ్వవిద్యాలయం పరిశోధకులు అలన్ వుడ్‌వర్డ్.ఇక రష్యావారు ఒక అడుగు ముందుకు వేసి 'లియర్-3' అనే సిస్టమ్‌ను తయారు చేశారు. ఇందులో మొబైల్ ఫోన్ టవర్స్‌లాగ పనిచేసే డ్రోన్స్ ఉంటాయి. అవి ఆరు కిలో మీటర్ల పరిధిలోనున్న సుమారు రెండు వేలకు పైగా మొబైల్ ఫోన్‌ల ఆచూకీ తెలుసుకునే శక్తి గలవి. ఈ రకంగా అధికారులను అనుసరించి మట్టుబెట్టిన సందర్భాల గురించి 'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో వివరంగా రాశారు.ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్, టార్గెట్ అక్విజేషన్, రీకన్నాయిజాన్స్ అంటే కంప్యూటర్ వాడకం సాయంగా గమ్యాలను గుర్తించే 'ఇస్తార్' సిస్టమ్‌లు ప్రస్తుతం అందరికీ అందుబాటులో ఉన్నాయి. కనుక క్షణాల్లో గమ్యాలను తెలుసుకుని మిసైల్స్ ప్రయోగించే వీలు కలుగుతున్నది. ఇక స్మార్ట్ ఫోన్‌లలో 'జీపీఎస్' అనే గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ ఉంటుంది. అది సులభంగా ఎదుటివారికి అందరి స్థావరాల ఉనికినీ అందజేస్తుంది. అన్నింటికీ మించి యుద్ధరంగంలోని సైనికులను భయానికి గురిచేసే, సందేశాలు కూడా మొబైల్ ఫోన్‌లలో వస్తున్నాయి అంటారు 'కోపెన్ హేగెన్ యూనివర్సిటీ' పరిశోధకులు గొలోవ్‌షెంకో. మీవాడు చనిపోయాడంటూ తప్పుడు సమాచారాన్ని



అందించిన సందర్భాలను ఆయన గుర్తు చేస్తున్నారు. ఈ బాధలు రెండు పక్షాల వారికీ తప్పడం లేదు. బాల్టిక్ స్టేట్స్‌లోనూ, అఫ్గానిస్తాన్‌లో కూడా ఈ రకం పద్ధతులను వాడి సైనికులను మానసికంగా వ్యథకు గురిచేసిన సందర్భాలను గురించి గొలోన్‌షెంకో వంటి పరిశోధకులు గుర్తు చేస్తున్నారు. రష్యా సైన్యం ఏప్రిల్ మొదటి తేదీన సుమారు 5 వేలమంది ఉక్రెయిన్, సైన్యాధికారులు, రక్షణ సిబ్బందికి మెసేజీలు పంపినట్టు సమాచారం. తాము కూడా ఇటువంటి సందేశాలు పంపుతున్నట్టు ఉక్రెయిన్ ఇంటీరియర్ అఫెయిర్స్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఫోన్ వాడుతున్న ప్రతి సైనికుడూ ఒక డేటా పాయింట్‌గా నిలచి, తమ గురించి సమాచారం వెదజల్లుతున్నట్లే లెక్క. అది సైనికులకు ప్రాణాపాయం కలిగిస్తున్నది.

# మట్టిలో మాణిక్యం... మన శివభాగ్యరావు

## తాను ఎదుగుతూ తనవారిని ఎదిగేలా పలు సంస్థల ఏర్పాటు.
## బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా,బహుజనుల గొంతుకగా పలు మీడియా సంస్థల స్థాపన

**డాక్టర్ కటికల శివ భాగ్యారావు.**మాజీ ఐ.ఆర్.ఎస్ అధికారి.అయన గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, చింతలపూడిలో 1960లో జన్మించారు.కటికల జార్జ్ ఉరఫ్ రామకోటి, కటికల కాంతమ్మ లు ఆయన తల్లిదండ్రులు గుంటూరు ఏసీ కాలేజీలో డిగ్రీ విద్యనభ్యసించిన ఆయన పిజీ డీపీయం లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 2014లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్ కమ్ ట్యాక్స్ అధికారి హెూదాలో పదవీ విరమణ చేశారు. సోషల్ ఎంటర్ప్రెన్యూర్, ఫిలాంత్రఫిస్ట్, మీడియా పర్సనాలిటీ. స్నేహ క్లబ్, స్నేహ మ్యాక్స్, స్నేహ మ్యారేజ్ బ్యూరో, స్నేహ వాణి, స్నేహ చిట్స్, స్నేహ టెలివిజన్ సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ గా కొనసాగుతున్నారు.



### చదువు తప్ప మరో ధ్యాస లేదు.. ఇల్లు తప్ప మరో ప్రపంచం తెలీదు ..

ఒక 20 యేళ్ల కుర్రాడు... విద్యార్థి దశలో, డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నప్పుడే సామాజిక సేవపై దృష్టిపెట్టారు. అంబేద్కర్ యువజన సంఘం స్థాపించి గ్రామాల్లో గ్రంథాలయాల్ని ఏర్పాటు చేయడం, ప్రతిభగల విద్యార్థుల్ని ప్రోత్సహించడం, ఉచిత ట్యూషన్లు చెప్పించడం... ఇలా పలు కార్యక్రమాల్ని చేపట్టారు. ఉద్యోగం చేస్తూనే పిజీ డీపీయం లో, న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. అయనే కటికల శివ భాగ్యారావు. పేద కుటుంబంలో పుట్టిన ఆయన చదువు, బాల్యం అంతా కష్టాల మధ్యే సాగింది. కృషి ఉంటే మనుషులు ఋషి లవుతారు అన్నట్లు గా కష్టపడి చదివి కేంద్ర ప్రభుత్వ కొలువు సొంతం చేసుకున్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన ఆయన తన పేదరికం ఒకసారి గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా తిరిగి ఈ సమాజానికి ఏం చేయగలం అని ఆలోచించడం ప్రారంభించాడు.


స్వర్గీయ కటికల రామకోటి గారు శ్రీమతి కాంతమ్మ గారు

### ఉద్యోగ ప్రస్థానం (1985-2014)

కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ లో యుడీసీగా ఉద్యోగ జీవితం ప్రారంభించిన శివ భాగ్యరావు ఒకే యేడాదిలోనే నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సొంత చేసుకున్నారు. తొలుత ఇన్ కమ్ టాక్స్ డిపార్ట్ మెంట్ లో ఇన్స్పెక్టర్ గా చేరారు. హైదరాబాద్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్ మెంట్ లో తొలి బాధ్యతలు స్వీకరించిన ఆయన అదే విభాగంలోనే, అక్కడే డిప్యూటీ కమీషనర్ గా పదవీ విరమణ పొందడం విశేషం. ఇన్స్పెక్టర్ హెూదా నుంచి అంచలంచెలుగా ఎదిగారు. ఐ.ఆర్.ఎస్ హెూదా అందుకున్నారు. అత్యుత్తమ సేవలు అందించినందుకు గానూ వృత్తిపరంగా 72 కమెండేషన్ లెటర్లు అందుకోవడం విశేషం. జి.ఆర్.రెడ్డి, చంద్రశేఖరన్, ఎమ్.ఎస్.రెడ్డి, ఆఫీసర్ దువ్వూరి శేషయ్య తదితర కమిషనర్ల నుంచి కమెండేషన్ లెటర్లు అందుకున్న శివభాగ్యారావు వృత్తిపరంగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఉద్యోగ విరమణ చేసిన ఆయన ఆ తర్వాత పూర్తిస్థాయిలో సామాజిక సేవకి అంకితమయ్యారు. సోషల్ ఎంటర్ ప్రెన్యూర్ గా కూడా అడుగుపెట్టిన ఆయన అందులో కూడా సామాజిక సేవా ధృక్కోణాన్ని వదిలిపెట్టలేదు. ప్రస్తుతం అంబేద్కర్ టీవీ ఛానెల్ని ప్రారంభించి విజయవంతంగా నడిపిస్తున్నారు.

### సేవా ప్రస్థానం

ఒక విద్యార్థిగా తన చదువు, తన ఇల్లే అప్పటిదాకా శివభాగ్యారావు ప్రపంచం. అంబేద్కర్ గురించి చదివాకా ఆయన ఆశయాలతో పాటు, మన సమాజానికి మనం తిరిగి ఏం ఇవ్వగలమనే ఆలోచన ఆయన్ని ఇంటి నుంచి బయటికొచ్చేలా చేసింది. మరో ప్రపంచంవైపు అడుగులు వేసేలా చేసింది. అలా సామాజిక సేవవైపు కదిలారు శివభాగ్యారావు. తండ్రి కటికాల జార్జ్ ఉరఫ్ రామకోటి నుంచి అబ్బిన నాయకత్వ లక్షణాలు కూడా అందుకు ప్రధాన కారణమయ్యాయి. సొంతూరిలో అంబేద్కర్ యువజన సంఘంను స్థాపించారు. తన తోటి విద్యార్థులు, జూనియర్లు, సీనియర్లని కలుపుకుని గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ఉచిత ట్యూషన్లు నెలకొల్పారు. ప్రతిభ గల విద్యార్థుల్ని ప్రోత్సహిస్తూ వాళ్లకి అండగా నిలిచారు. మరోపక్క సమాజంలో పేదరికం ఆయన్ని కలచివేసింది. వాళు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే కొంత భూమి ఆసరాగా ఉండాలనుకున్నారు. ఆ ఆలోచన వచ్చిందే తడవుగా అప్పటి స్థానిక వీఆర్వోతో మాట్లాడి... తుంగభద్ర కాలువ సమీపంలో నిరుపయోగంగా ఉన్న భూమిని ఒకొక్కరికి 25 సెంట్ల చొప్పున 82 మంది పేదలకు ఇప్పించారు. ఆ స్థలంలో వాళ్ల చెట్లు నాటుకోవడం, ఇతరత్రా కూరగాయులు పండించుకోవడంతో ఆర్థికంగా వృద్ధి చెందారు. అది ఆయనలో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించింది. సమాజ సేవ దిశగా మరింత ఆత్మ విశ్వాసంతో అడుగేసేలా చేసింది. 1985 లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన శివ భాగ్యారావు అక్కడ కూడా తాను నడిచొచ్చిన బాటని మరిచిపోలేదు. ఆంధ్రబ్యాంక్లో పనిచేస్తున్న భార్య కటికల స్వర్ణలత, ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్ లో పనిచేస్తున్న తమ్ముడు కటికల వెంకట్రావు, తండ్రి కటికల జార్జి ఉరఫ్ రామకోటి తో కలిసి ముప్పై గ్రామాల్లో గ్రంథాల యాలు ఏర్పాటు చేశారు. 2000 సంవత్స రంలో ఆ సేవా కార్యక్రమాల్ని ఓ ట్రస్ట్ పేరుపై చేయాలనే ఆలోచనతో తన తల్లి పేరుపై కటికల కాంతమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించారు. ప్రస్తుతం 45 గ్రామాల్లో ఈ సొసైటీ పలు రకాల సేవలు అందిస్తోంది.



### స్నేహ క్లబ్ కు నాంది

తను, తన కుటుంబం కలిస్తేనే సమాజానికి ఇంత మేలు జరుగుతోంది, ఇక నాలాంటి పది మంది కలిస్తే ఇంకెంత మందికి ప్రయోజనం కలుగుతుంది? ఈ ఆలోచనే వచ్చింది శివ భాగ్యారావుకి. అంతే... తనలాగా భావసారూప్యత కలిగిన మరికొంతమందితో తన ఆలోచనల్ని పంచుకున్నారు. తన డిపార్ట్మెంట్ తో పాటు ఇతర డిపార్టుమెంట్ లలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ, ఉద్యోగుల్ని కలిపారు. అందరూ చేయి చేయి కలిపారు. అదే... స్నేహ క్లబ్ రూపాంతరం చెందింది. 2008 లో బిసి ఉద్యోగులు, అభ్యుదయ వాదులు స్నేహ క్లబ్ తో చేతులు కలిపారు.



2001 లో ఏర్పాటైన ఈ క్లబ్ ఇంతింతై వటుడింతై అన్నట్టుగా 12 వేల మందితో శాఖోపశాఖలుగా విస్తరించింది. ఆంధ్రప్రదేశ్ తో పాటు కర్ణాటక, మహారాష్ట్రలలో కూడా స్నేహ క్లబ్లు ఏర్పాటయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో మాత్రం 23 జిల్లాలతో కలిపి 202 క్లబ్ లు ఏర్పాటయ్యాయి. 2వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. ఉద్యోగులంతా కలిసి ఎక్కడికక్కడ గ్రూప్ గా ఏర్పాటైన క్లబ్స్ ఆధ్వర్యంలో గ్రామాలకి వెళ్లి ఆర్థికంగా, సామాజికంగా వెనకబడినవాళ్ళకి అండగా నిలుస్తున్నారు. పేదపిల్లలకు పాఠ్య పుస్తకాలు, నోట్సులు కొనివ్వడం, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయడం ఇలా 30 రకాల సేవల్ని అందించడం మొదలుపెట్టారు. ఈ ప్రయత్నం ఎంతోమందికి స్ఫూర్తినిచ్చింది. దాంతో ఉద్యోగులే కాకుండా ప్రైవేటు రంగాల్లో స్థిరపడినవాళ్లు, వైద్యులు, ఇంజినీర్లు ముందు కొచ్చారు. స్నేహ క్లబ్లో భాగమయ్యారు. ఈ క్లబ్స్ ఏర్పాటు ఆలోచన, సేవా కార్యక్రమాలు మెచ్చి యు.ఎన్.ఎ కి చెందిన వెస్ట్ బ్రూక్ యూనివర్సిటీ శివ భాగ్యరావుని గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. అప్పటి ఏపీ గవర్నర్ ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు.

### మన వాణి కోసం... స్నేహ వాణి

స్నేహ క్లబ్ ద్వారా జిల్లాకి సంబంధించిన ఆ జిల్లాలో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి శని, ఆదివారాల్లో ఉద్యోగులు గ్రామాలబాట పట్టి పలు కార్యక్రమాలు నిర్వహించారు. కానీ అప్పట్లో ఇన్ని కార్యక్రమాలు చేపడుతున్నా ఏ పత్రికల్లోనూ వార్తలు రావడం లేదు. అప్పట్లో వచ్చిన పలు పత్రికల్ని సంప్ర దించి మా ఎస్సీ, ఎస్టీ వార్తలు కనీసం నగం పేజీ అయినా వెయ్యండి, వేం కొన్ని వేల కాపీలు కొంటామని అడగ్గా, మీరు ఎన్ని కాపీలు కొన్నా మేం ప్రత్యే కంగా ఎస్సీ ఎస్టీ పేరుతో వార్తలు ప్రచురించమ ని చెప్పారు. అప్పుడు... మన వార్తలు మనమే రాసుకోవాలని ఏర్పాటుతో రూపుదిద్దుకుంది స్నేహవాణి పత్రిక.

### బహుజనుల ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ కోసం... స్నేహ మ్యాక్స్

2007లో స్నేహ క్లబ్ కార్యకలాపాలు మరింతగా పెరిగాయి. చేస్తున్న పనులు ఎక్కువ, వచ్చే నిధులు తక్కువ. క్లబ్ కి తగిన ఆదాయం కూడా రావాలనే ఉద్దేశంతో మనమే చిట్స్ వేసుకుందాం, వచ్చిన ఆ లాభాన్ని స్నేహ క్లబ్ కి ఇద్దామంటూ స్నేహ చిట్స్ ఏర్పాటు చేశా రు. ప్రపంచంలో ఏ కంపెనీ కూడా మొత్తం లాభాల్ని ఛారిటీకి ఇవ్వడం లేదు. స్నేహ చిట్స్ మాత్రం మొత్తం లాభాల్ని స్నేహ క్లబ్ కి ఇస్తుంది. శివ భాగ్యారావు ఈ సంస్థల కార్యకలాపాల్లో భాగంగా ఎన్నో ఊళు తిరిగారు. ఆ క్రమంలో ఆయన చూసిన పరిస్థితులు, మహిళల ఆర్థిక పరిపుష్టి ఆయన్ని స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (స్నేహ మ్యాక్స్) ఏర్పాటుకి దారితీసింది. అక్టోబరు చివరి నుంచి డిసెంబరు తొలి వారం వరకు భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పులు తీసుకున్నారు మహిళలు. అప్పు తాలూకూ కిస్తులు కట్టడానికి ఆడవాళ్లు వడ్డీ వ్యాపారస్తుల దగ్గరికి వెళుతుంటారు. ఆ సమయంలో వాళ్ల ఆర్థిక బలహీనతని ఆసరాగా చేసుకుని ఇబ్బందుల పాలు చేస్తుంటారు. ఆ సమయంలో వాళ్ల ఓటుని కూడా తాకట్టు పెట్టే పరిస్థితులు వస్తుంటాయి. అలా జరగకూడదంటే వీళ్లని మొదట అప్పుల నుంచి విముక్తి చేయాలనే ఆలోచనతో స్నేహ మ్యాక్స్ ఏర్పాటు చేశారు. మన డబ్బు మనమే డిపాజిట్ చేసుకోవాలి, మనవాళ్లకి మనమే అప్పులు ఇవ్వాలన్న ఆయన ఉద్దేశమే ఈ సంస్థ లక్ష్యం. ఇప్పటికీ



రూ: 40 కోట్ల టర్నోవర్ తో నడుస్తోంది. ఇందులో డిపాజిటర్లకి హామీగా ఎవరుంటారనే ప్రశ్న సభ్యుల నుంచి రావడంతో శివభాగ్యారావు తన శ్రీమతి స్వర్ణలతని ఆంధ్రా బ్యాంక్ ఆఫీసర్ ఉద్యోగానికి విరమణ చేయించి ఆ బాధ్యతల్ని అప్పజెప్పారు. ప్రస్తుతం ఆ సంస్థకి స్వర్ణలత ఛైర్మన్ గా కొనసాగుతున్నారు. డిపాజిటర్ల హామీ కోసమే తన కొడుకుని సివిల్ సర్వీస్ ఉద్యోగాలకు పంపనని హామీ ఇచ్చారు. ఈ సంస్థకి వస్తున్న పదిశాతం లాభాల్ని కూడా స్నేహ క్లబ్ కే ఇస్తున్నారు.

### మీ వార్తలు మీరే... స్నేహ ఛానల్

2012లో శివ భాగ్యారావు చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చారు. డిపార్ట్మెంట్ పరంగానూ, స్నేహ గ్రూప్స్ పరంగానూ న్యూస్ కవర్ చేయమని మీడియాని సంప్రదించినప్పుడు ఒక చౌదరిగారు చెప్పిన సమాధానం శివభాగ్యారావుని ఆలోచింపజేసింది. రిజర్వేషన్లు అంటేనే మింగుడుపడని ఆ చౌదరిగారు... ఎస్సీ,ఎస్టీలు, బీసీలు మామీద పడి ఏడుస్తారు. మీ సమస్యల్ని మీరు చూపించుకోవచ్చు కదా, మమ్మల్ని అడగడం ఎందుకు? అంబేద్కర్ రిజర్వేషన్లు తీసుకొస్తే మీరందరూ బాగుపడ్డారనే విషయం మీకు తెలుసు. మాకు రిజర్వేషన్ అంటేనే ఇష్టం లేదు, మీరు రిజర్వేషన్ ను ఎంజాయ్ చేస్తున్నారు. మీలోనూ కోట్లు సంపాదిస్తున్నవాళ్లు ఉన్నారు. మీరంతా తలా పదివేలో, వెయ్యి రూపాయలో వేసుకుంటే నాలుగైదు ఛానల్స్ పెట్టుకోవచ్చు. మీరు ఆ పని చేయకుండా ప్రతిదానికీ మమ్మల్ని అడుగుతారేంటి? అన్నారట. ఆ మాటలే స్నేహ ఛానల్ ఏర్పాటు వైపు అడుగులు వేసేలా చేయించాయి. 2013 జనవరిలో స్నేహ క్లబ్ జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసి స్నేహ టీవీకి అంకురార్పణ చేశారు. రెండేళ్లలో టీవీ ఛానల్ తీసుకురావాలని నిర్ణయించగా, పదిహేను రోజుల ముందే ప్రసారాలు మొదలయ్యాయి. దీంతోపాటు ప్రజాపాలన పత్రికని కూడా స్థాపించారు. జనరల్ మీడియాతోనే ఇంతగా వేలు జరిగినప్పుడు, ప్రత్యేకంగా బహుజనుల కోసం అంబేద్కర్ టీవీ పేరుతో ఛానల్ పెడితే మరిన్ని మేళ్లు జరుగుతాయి కదా అనే ఆలోచన ప్రస్తుతం కొత్త ప్రయత్నం దిశగా నడిపిస్తోంది. బుద్ధుడు పుట్టినరోజున అంబేద్కర్ రాజనీతి పోరాటాన్ని మొదలు పెట్టారు శివ భాగ్యారావు. అంబేద్కర్ వర్ధంతి రోజున 'మాస్టర్ కీ చానల్ (అంబేద్కర్ టీవీ)ని ప్రారంభించారు. ఆకాశంలో సగం అంబేద్కర్ టీవిలో సగం మహిళలు అన్న భావనతో యూ ట్యూబ్ లైవ్ ప్రారంభ బాధ్యతలు పూర్తిగా మహిళా డైరెక్టర్లకు అప్పగించారు. 'మాస్టర్ కీ చానల్' (అంబేద్కర్ టీవీ) 11 ఏప్రిల్ 2020 న 'యూ ట్యూబ్ లైవ్' క్రౌడ్ ఫండింగ్ ద్వారా ఈ టీవీని మొదలుపెట్టారు.

### రాజకీయ ప్రస్థానం

ఐ.ఆర్.ఎస్ అధికారిగా పనిచేస్తున్న సమయంలోనే కటికల శివభాగ్యారావుపై రాజకీయ పార్టీల దృష్టి పడింది. వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి టికెట్టు ఇస్తామని పిలిపించి ఉద్యోగానికి రాజీనామా చేయించారు. నామినేషన్ కోసం బి.ఫామ్ ఇస్తామని చివరి నిమిషంలో ఆయనకి ఇవ్వాల్సిన సీటు మరొకరికి ఇచ్చారు. మాట తప్పను, మడమ తిప్పనని చెప్పిన జగన్ అప్పట్లో శివ భాగ్యారావు విషయంలో మాత్రం మాట తప్పారు, మడమ తిప్పారు. ఎన్నికలలో పోటీ చేయలేదు కాబట్టి మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ఉద్యోగంలో చేరవచ్చని తన తోటి అధికారులు, పై అధికారులు చెప్పినా ఆయన సామాజిక సేవ వైపే మొగ్గు చూపారు. బహుజనులకి రాజ్యాధికారమే లక్ష్యంగా 'మాస్టర్ కీ చానల్ (అంబేద్కర్ టీవీ)'ని ఏర్పాటు చేయడమే కాకుండా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి వంటి పలు బహుజన సంస్థలు స్థాపించి బహుజనులకు గొంతుకగా, పలు బహుజన సంస్థలతో అభినవ అంబేద్కర్ గా కీర్తించబడుతున్న మన శివ భాగ్య రావు చిరకాల వాంఛ అయిన బహుజన రాజ్యాధికార సాధనలో ఆయన్ని విజయం వరిస్తుందని ఆశిద్దాం.....

## పొలాల్లో చెత్త కాల్చినప్పుడు తగు జాగ్రత్తలు పాటించండి: ఎస్సై తేజావత్ కవిత



బోనకల్ ,మే 15 ప్రజాపాలన ప్రతినిధి: పంట పోలా ల్లో చేత్త కాల్చేటప్పుడు నిప్పు పట్లా అప్రామతంగ ఉండాలని మండలంలో అళ్లపాడు గ్రామ రైతుల తో ఎస్సై కవితా అన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎండాకాలం రోజులు ఎండలు బాగా ఉన్నాయి పంట పోలం లో చేత్త కాల్చేటప్పుడు రైతులు తగు జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలని, నిప్పు పేట్టీనప్పుడల్లా ఎవరి పోలంలో వారు జాగ్రత్తలు తీసుకోవాలని లేని చో ఇతరుల కరెంట్ మోటార్లు సుబాబుల్ పంటలు రోడ్డు పక్కన నాటిన చేట్లు కాలి పోకుండ చూసుకోవాలని ఆళ్లపాడు రైతులకు తేలియా చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, టిడిపి నాయకులు మరీదు బరకయ, పారా వేంకటమేహన్ రావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



మేడిపల్లి, మే 15 (ప్రజాపాలన ప్రతినిధి) :పేద ప్రజలకు తక్కువ ఖర్చులతో మెరుగైన వైద్య సేవలను ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు అందించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సూచించారు. ఉప్పల్ బస్ డిపో ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏబి న్యూ లైఫ్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని స్థానిక కార్పొరేటర్ పిట్టల మల్లేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ చైర్మన్ డాక్టర్ బాలకృష్ణ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే అనిల్ కుమార్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్లు అనంత రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాయకులు బండి సతీష్ గౌడ్, బొడిగే కృష్ణ గౌడ్,డాక్టర్ విక్టర్ ఇమాన్యుల్, హాస్పిటల్ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అంజన్ కుమార్, శరత్ గౌడ్, మత్స్యగిరి గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, గిరీష్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9848236015 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |


## నియోజకవర్గ పరిధిలో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా పరిషత్ చైర్మన్



మధిర మే 14 ప్రజా పాలన ప్రతినిధి నియోజవర్గపరిధిలో జిల్లా పరిషత్ లింగాల కమల్ రాజు పలు కార్యక్రమాల్లో హాజరై ఆదివారం నాడునియోజకవర్గ పరిధిలో వలు మండలాలలో జరుగుతున్నటువంటి శుభకార్యాలకు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఎర్రుపాలెం మండలం ఇనగాలి గ్రామం లో జరుగుతున్నటువంటి కర్నాటి శ్రీనివాసరావు కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మధిర టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకకు హాజరై కేక్ కట్ చేసి వారికి కేక్ తినిపించారు. మధిర పట్టణ పరిధిలో సాయిబాబా గుడి వెనక చింతల బాబి గారి రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారుఆత్కూరు గ్రామంలో జరుగుతున్నటువంటి మినుగు వేలాద్రి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.బోనకల్లు మండలం గోవింద పురం ఎల్ గ్రామంలో జరుగుతున్నటువంటి జిక్కుల నరేంద్ర వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో జరుగుతున్నటువంటి జక్కుల నరసింహారావు కుమార్తె ఓనీల, కుమారుడి పంచ కట్టు వేడుకకు హాజరై చిన్నారులను దీవించారు వైరా కమ్మవారి కళ్యాణమండపంలో జరుగుతున్నటువంటి సిపిఎం నాయకులు వేదగిరి శ్రీనివాసరావు లేటు కుమారుని రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులను గురించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత మండలాల టిఆర్ఎస్ పార్టీ మార్కెట్ యాడ్ చైర్మన్ నాగేశ్వరావు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ వార్డు కౌన్సిలర్ లు అప్పారావు రజిని శ్రీనివాస్ రమేష్ చారి రామకృష్ణ నరేందర్ రెడ్డి హరీష్ ఇందిరా ఎర్రుపాలెం మండలం టిఆర్ఎస్ అధ్యక్షులు శివ జై వి రెడ్డి.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

**ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య**




నస్పూర్, మే 15, ప్రజాపాలన ప్రతినిధి: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నర్సయ్య భవన్ లో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కార్యదర్శి మేకల దాసు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీతారామయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇవ్వాల్సి ఉన్నా సింగరేణి యాజమాన్యం హైపవర్ కమిటీ లో సింగరేణి సంస్థ సభ్యులం కాదు అంటూ వేతనాలు పెంచకుండా దాటివేస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సింగరేణి యాజమాన్యంన్ని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అందరికీ సిఎంపీఫ్ మాత్రమే కట్ చేయాలి, అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న రూఫ్ బోర్డింగ్ కార్మికులు ఫైర్ సీల్ కార్మికులకు, ఇతర విభాగాల కార్మికులందరికీ హై స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరిగినా సింగరేణి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించి మెరుగైన వైద్యం కార్పొరేట్ హాస్పిటల్లో చేయించాన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు బ్యాంకుల ద్వారా 60లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని కోరారు . సిఎంపీఫ్ చిట్టీలు ప్రతి సంవత్సరం ఇవ్వాలి. కాంట్రాక్ట్ కార్మికులు అందరికీ సింగరేణి హాస్పిటల్స్ లో ఓపి, ఐపీ సేవలందించాల న్నారు. కాంట్రాక్ట్ కార్మికుల పనిస్థలాల్లో పూర్తి సామాజిక భద్రత సింగరేణి యాజమాన్యం వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, బ్రాంచ్ కార్యదర్శి కొట్టే కిషన్ రావు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దొడ్డిపట్ల రవీందర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్, దీలీప్ కుమార్, శివ, సందీప్, టి.రవి , ఈ.శంకర్, సమ్మయ్య, వెంకటేష్, ,సత్యనారాయణ, స్వప్న ,శ్రీలక్ష్మీ ,శారద పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రవాణా బంద్ ను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**




మంచిర్యాల బ్యూరో, మే15, ప్రజాపాలన: ఈ నెల 19 న తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర రవాణా బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ కోరారు. సీఐటీయు ఆధ్వర్యంలో ఆదివారం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్, ఉత్కూర్ చౌరస్తా, కరీంనగర్ చౌరస్తా, గాంధీ చౌక్ ప్రాంతాల్లో ఉన్న ఆటో, ట్రాలీ,క్యాబ్, ఇతర వాహనాల అడ్డాల దగ్గరికెళ్ళి కార్మికులతో మాట్లాడి కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2019 సంవత్సరంలో మోటార్ వాహనాల చట్టం 2019 ని సేఫ్టీ పేరుతో భారీ చలాన్లు పెంచుతూ ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు.. ఈ చట్టం ద్వారా మోటార్ వాహన యజమానులు , కార్మికులు నడ్డి విరిచి వేలాది, లక్షలాది రూపాయల పెనాల్టీలు వేసి,కార్మికుల బతుకులపైన పెను భారం మోపుతోందని విమర్శించారు. అదేవిధంగా వాహన కొనుగోలు దానిపైన తెలంగాణ ప్రభుత్వం పన్నుల భారం మోపిందని ,. వాహనాల జీవితకాల పన్ను రెండు మూడు అంచెలుగా పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు బాపు, బాబా, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ముంటే రండి.. ఒకేసారి ఎన్నికలకు వెళ్దామంటూ అమిత్‌షాపై తలసాని ఫైర్



హైదరాబాద్: కేంద్ర మంత్రి అమిత్‌షాపై తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేస్తే వెంటనే దేశవ్యాప్త ఎన్నికలకు టీఆర్ఎస్ సిద్ధమని తలసాని సవాల్ విసిరారు. దమ్ముంటే రండి.. ఒకేసారి ఎన్నికలకు వెళ్దామని తలసాని అన్నారు. మీరు గెలుస్తారో.. మేం గెలుస్తామో ప్రజలు నిర్ణయిస్తారని తలసాని చెప్పారు. అధికారంలో ఉన్నామని ఏదిపడితే అది మాట్లాడతామంటే చెల్లదన్నారు. కేంద్ర హోంమంత్రిగా ఉన్న అమిత్‌షా ఇలా మాట్లాడటం సరికాదని, పదవులన్నీ కేసీఆర్ కుటుంబానికే అన్న అమిత్‌షా.. మిగతా మంత్రులకు ఏం సమాధానం చెబుతారని తలసాని ప్రశ్నించారు. గుజరాత్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎందుకు నిర్మించలేదని, కళ్లుండీ చూడలేని కబోదులు బీజేపీ నాయకులు అంటూ మంత్రి తలసాని విమర్శలు గుప్పించారు.

## నకిలీ డాక్యుమెంట్లతో భూములను విక్రయిస్తున్న అక్రమార్కులు





మేడ్చల్ జిల్లా (ప్రజాపాలన) : మేడ్చల్ జిల్లా కీసర పోలీసు స్టేషన్ పరిధి రాంపల్లిలో సర్వే నెంబర్ 354,355,356,మరియు 357 లో 1214 గజాలను ప్లాట్స గా విభచించి నకిలీ డాక్యుమెంట్స్ పత్రాలు సృటించి విక్రయిస్తున్న ఎనిమిది మంది నింధితులను అరెస్ట్ చేసిన కీసర పోలీసులు. వీరి వద్ద నుండి రెండు కార్లు స్టాంప్స్,బండ్ పేపర్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు. సుమారు ఈ ప్లాట్స్ విలువ ఐదు కోట్లు.వీరిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించిన పోలీసులు.దొంగ రిజిస్ట్రేషన్స్ చేసిన విషయంపై కీసర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వారిని కూడా పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

## హెూమ్ కంపోస్టింగ్ డస్ట్ బిన్ లను పంపిణీ చేసిన కార్పోరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, మే15 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్లో మహిళలకు హెూమ్ కంపోస్టింగ్ డస్ట్ బిన్ లను స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ ప్రజల సహకారంతో డివిజన్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మహేందర్, మధు,నళిని,అనూష,కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జన్నారంలో జాబ్ మేళా

జన్నారం రూరల్, మే 15, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ని స్లేట్ హైస్కూల్ లో ప్రవేట్ రంగంలో ఉద్యోగాలకు ఈ నెల 17 మంగళవారం జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని స్లేట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈమేరకు ఆదివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అపోలో పార్మసీలో ఉద్యోగ ఖాళీలు పార్మసిస్ట్ 25, ట్రాన్సి పార్మసిస్ట్ 25, పార్మరీ అసిస్టెంట్ 25, రీటైల్ ట్రాన్సి అసోసియేట్ 25, ఉద్యోగాలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెం, 8247656356 తో సంప్రదించాలని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న యువనేత బీపీ నాయక్

బోనకల్, మే 15 ప్రజాపాలన ప్రతినిధి: ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చాకచక్యంగా కాపాడిన యువనేత బీపీ నాయక్. వివరాల్లోకి వెళితే తెల్లవారుజామున 2 గంటలకు హుజూర్నగర్ వెళ్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకుల వాహనం కోదాడ సమీపంలో నేషనల్ హైవే 65 రోడ్డు డివైడర్ కు బలంగా ఢీ కొనడంతో పల్టీలు కొడుతూ ఎదురుగా వస్తున్న లారీ కంటైనర్ ను ఢీకొన్నది. అదే సమయంలో అమిత్ షా ప్రజా సంకల్ప యాత్ర రెండో విడత ముగింపు సభ పూర్తి చేసుకొని తుక్కుగూడ నుండి బయలుదేరిన బీపీ నాయక్, టీమ్ సంఘటనా స్థలానికి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్నారు. విషయం తెలుసుకొని వాహనం దగ్గరికి వెళ్ళేసరికి లోపల ప్రయాణికులు ఇరుక్కుపోవడంతో బయటకు రాలేని పరిస్థితి, వెంటనే అత్యవసర వైద్య సహాయార్థం 108, పోలీసులకు సమాచారం ఇచ్చి అక్కడి బాటసారుల సహాయంతో కారు తలుపులు పగలగొట్టి 6గురు క్షతగాత్రులను బయటకు తీయగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి, ఆ తర్వాత వెంటనే 108 ద్వారా స్థానిక ఆస్పత్రులకు పంపారు.ఈ విషయం తెలుసుకున్న ప్రజలు, నాయకులు బీపీ నాయక్ సాహసాన్ని, మానవత్వాన్ని అభినందనలు తెలిపారు.

## టిఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్ కూతురు వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 15 ప్రజా పాలన ప్రతి నిధి :రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ కూతురు వివాహానికి ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్ళు ఉండాలని దీవించిరు ఈ కార్యక్రమంలో బంటి ఫోర్స్ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఎంపిటిసిలు సర్పంచులు జెడ్ పి టి సి లు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ధర్మపురి పయనం

ధర్మపురిలో ప్రతి శనివారం అంగడి సాగుతుంది. అంగట్లో బియ్యం, పప్పులు, కూరగాయలు, బట్టలు మొదలైనవి అమ్ముతుంటారు. ధర్మపురిలో లుచ్చలు అనే బియ్యం ఒక ప్రత్యేకత. లుచ్చలు అనే బియ్యంతో వండిన అన్నం ఇలా నోట్లో వేసుకుంటే నెయ్యితో కలిపి తిన్నట్టుగా గొంతులో జారిపోతుంది. చిన్నగా ఉంటాయి. రుచికరంగా ఉంటాయి. సాంబ్రాలు, కిచిడీలు, బీపీటి వంటివి అన్నీ లుచ్చలు తర్వాతే. ఇప్పుడు లుచ్చలు బియ్యం కనపడకుండా పోయాయి.

ధర్మపురి శనివారం అంగడికి జగిత్యాలనుండి చాలామంది బట్టల మూటలు తీసుకొని అమ్మడానికి వస్తుండేవారు. కొందరు కారంపొడి, పసుపుపొడి, పాతబట్టలు, ఎల్లిగడ్డలు, ఉల్లిగడ్డలు కూడా అమ్ముతుండేవారు. పాలమూరు లేబరుతో సహా స్థానికులు కూడా శనివారంనాడు అన్నీ సరుకులు కొనుక్కునేవారు. మంచి నూనె, గ్యాస్ నూనె తప్ప వంటకు సంబంధించినవన్నీ శనివారం అంగట్లో లభిస్తాయి.

ఒకాయన ఎక్కడో ఆంధ్రా ప్రాంతం నుండి వచ్చి స్తంబంకాడి అంజయ్య హొటల్‌లో జీతం ఉండి ఆ తర్వాత స్వంతంగా టిఫిన్ సెంటర్ పెట్టుకున్నాడు. తర్వాత తీసివేశాడు. ఆయన నేను హొటల్ పెట్టినప్పుడు నా వద్ద పనికి కుదురుకున్నాడు.

నేను కొంతకాలం మిద్దెమీద హొటల్‌ను నడిపాను. ఎనిమిది టేబుల్లు ఉండేవి. రోజు పాలు తెచ్చేవాళ్లు భోజనం వేళదాకా హొటల్లో పనిచేసేవారు. కాకపోతే పాలు పలచగా తీసుకొచ్చేవాళు. భార్యాభర్తలిద్దరు పనిచేస్తుండేవారు. గోదావరి అవతల ఒడ్డునుండి కాశిపేట గ్రామంనుండి బల్లచెక్కలపై గోదావరి దాటి పాలు, పెరుగు తెస్తుండేవారు. వాళ్లు తెచ్చే పాలు బాగా చిక్కగా ఉండేవి. పలుచగా పాలు తెచ్చినవాళ్లు కూలి తీసుకోకుండా పొద్దంతా పని చేయడం వల్ల అది ఎంతో సహకారిగా ఉండేది.

హొటల్లో సప్లయ్‌కి, వంటకు రకరకాల వ్యక్తులు వచ్చేవారు. ఇళ్లల్లోనుండి పారిపోయినవారు. హొటల్‌లో పనిచేసి హొటల్‌లోనే పడుకోవచ్చు అనే ఉద్దేశంతో హొటల్‌లో సప్లయ్‌కి కుదురుకునేవారు. అలా వచ్చినవారికి పైసలిచ్చి కిరాణా షాపులో సామాను తెమ్మని పంపిస్తే ఆ పైసలు తీసుకొని, సామాను తెచ్చేదాక నమ్మకం ఉండేది కాదు. ఒకరిద్దరు అలా పైసలు తీసుకొని అటునుంచి అటే పారిపోయేవారు. అట్లా హొటల్లో గిరాకి చూసి, చూసి తిట్టుకొని వెళ్లిపోయేవారు.

ఒక వంట మనిషి తన టిఫిన్ సెంటర్ మూసివేసి నా వద్ద హొటల్‌లో పని చేయడానికి కుదురుకున్నాడు. అన్నీ వెజిటేరియన్ వంటలే. చాలా అద్భుతంగా వంట చేసేవాడు. కందిపప్పు వంట చేస్తే, దాని రుచి ఇప్పటికీ నోరూరుతుంది. ఉన్న సరుకులతోనే ఏదో మాయ చేసినట్టు అద్భుతంగా వంట చేసేవాడు. చాలా నమ్మకంగా పనిచేసేవాడు. రోజుకు ఐదు కిలోల బియ్యం హొటల్లో ఉడికేవి. ఇడ్లీ, వడ, పూరి టిఫిన్లు అతను బాగా రుచికరంగా కూరలు వండేవాడు. గిరాకి తట్టుకోవడం కష్టమయ్యేది. ఎందుకంటే సప్లయర్లు గిన్నెలు కడిగే క్లీనర్లు పది పదిహేను రోజులకు ఒకరు పారిపోయేవాళ్లు. అటు వంటవద్ద, ఇటు సప్లయ్, ఇటు కౌంటర్ మూడు చూసుకోవడం కష్టమయ్యేది. హొటల్ నడపడానికి స్వంత మనుషులు కనీసం ముగ్గురు ఉండాలి. ఈ విషయం అనుభవంమీద తెలిసివచ్చింది. కూరగాయలు, కిరాణం వంటి సామాన్లు కొనుక్కురావడానికి స్వంతమనిషి ఉండాలి. వంట చేసేచోట, సప్లయ్ మనుషులమీద నిగరానికి స్వంత మనుషులు ఉండాలి. క్యాష్ కౌంటర్‌మీద ఉంటూ అటు సప్లయర్లను, ఇటు వంటలను మేనేజ్ చేస్తూ స్వంత మనుషులు ఉండాలి. ఈ ముగ్గురు స్వంత మనుషులు లేకపోతే హొటల్ నడపడం చాలా కష్టం. నా స్నేహితులు అప్పుడప్పుడు కౌంటర్‌మీద కూర్చునేవారు. నేను అటు కౌంటర్, ఇటు సప్లయ్, అటు వంట మూడింటిని చూస్తుండేవాడిని. హొటల్‌లో గిన్నెలు కడగడానికి చిన్నపిల్లలు ఇంటినుంచి పారిపోయి వచ్చినవారు పని చేస్తుండేవారు. వాళ్లు గిన్నెలు కడిగి కడిగి చేతులు నీళ్లల్లో నాని వేళ్లమధ్య తెల్లగా అయ్యేది. పలచటి పాలు తెచ్చినవాళ్లు కూడా అప్పుడప్పుడు ప్లేట్లు తీయడానికి, కడగడానికి ఆసరా అయ్యేవారు. ఆ పిల్లలకు కూడా కొద్దిగ అడ్వాన్స్ ఇవ్వగానే చెప్పా పెట్టకుండా పారిపోయేవారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## జల్లా కృష్ణ రాకేష్ పుట్టినరోజు సందర్భంగా అనాధ ఆశ్రమాలలో అన్నదానం



మధిర మే 14 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు సేవాసమితి ఆధ్వర్యంలో చిరంజీవి జల్లా నాగరాజు కుమారుడు చిరంజీవి జల్లా కృష్ణ రాకేష్ "పుట్టినరోజు సందర్భంగా" డాక్టర్ వసంతమ్మ సేవా సదనం ఆశ్రమం నందు మరియు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంల నందు వికలాంగులకు మతిస్థిమితం లేని వారికి వృద్ధులకు అన్నదానం చేసినారుఈ కార్యక్రమం ఖమ్మం జిల్లా వాసవి చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి రవి చేత ప్రారంభించినారు ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంక్షేమ రాష్ట్ర కన్వీనర్ పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ మధిర నివాసులు ఎక్కడ నివసిస్తున్న సొంత గ్రామం మమకారం మీద ఇక్కడ గుర్తుంచుకొని వికలాంగులకు మా ద్వారా సహాయ సహకారాలతో సేవ చేయటం చాలా గొప్ప విషయమని తెలుపుతూ చిరంజీవికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోమటిడి శ్రీనివాసరావు మిర్యాలకాశీ విశ్వేశ్వరరావు, చారుగుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి,యర్రా లక్ష్మణ్, జల్లా రాధాకృష్ణ, నాళ్ళ విజయ్ కుమార్, ఖమ్మం జిల్లా వాసవి చిరు వ్యాపారుల సంఘం మహిళా అధ్యక్షురాలు కనికిచర్ల రజిని, సెక్రటరీ కనకచర్ల లక్ష్మణ నగేష్, ఎస్కే సైదా పాల్గొన్నారు

## మధిర చిరు వ్యాపారుల ఆర్యవైశ్యులకు బ్యాంకు రుణాల సమావేశం




మధిర రూరల్ మే 14 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం" మధిర ఆవరణ శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ నందు మధిర లోని పేద చిరు వ్యాపార ఆర్యవైశ్యులకు ఆర్య వైశ్య సంక్షేమ మరియు ఖమ్మం శ్రీ వాసవి చిరు వ్యాపారుల కమిటీ ఆధ్వర్యంలో బ్యాంకు రుణాల సమావేశం ఏర్పాటు చేయడమైనదిఈ సమావేశంలో వాసవి చిరు వ్యాపారుల అధ్యక్షులు మిట్టపల్లి రవి సెక్రటరీ కనికిచర్ల లక్ష్మణ నగేష్ గార్లు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు చిరు వ్యాపారం చేసుకొనుటకు తక్కువ వడ్డీతో బ్యాంకు ద్వారా రుణం సదుపాయం అందిస్తామని తెలిపారుప్రతి పదిమంది ఒక గ్రూపుగా ఏర్పడితే 60 పైసలు వడ్డీతో 25 నెలలు రికవరీతో ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందజేస్తామని తెలిపారు మీరు సకాలంలో రుణం చెల్లిస్తే భవిష్యత్తులో పెద్ద అమౌంట్ ఇస్తారని మీ వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందని ఈ కార్యక్రమం పేద ఆర్యవైశ్యులకు ఎంతో శక్తిని నిస్తుందని తెలిపారుఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంక్షేమ సంఘం కన్వీనర్ పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ అధిక వడ్డీలు భారమవుతున్న ఈ రోజుల్లో స్వల్ప వడ్డీతో అందజేయడానికి మా ఆహ్వానం మేరకు మదిరకు విచ్చేసిన మిట్టపల్లి రవి గారు మదిర ఆర్యవైశ్య పేదలకు కూడా ఆర్థిక సహకారం అందించడానికి ముందుకు వచ్చినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దలు ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహరావు, దాచేపల్లి ముత్యాలు కపిలవాయి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ చిరు వ్యాపారులకు చక్కటి సదవకాశంని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంక్షేమ సభ్యులు మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, యర్రా లక్ష్మణ్, వందనపు శ్రీనివాసరావు పబ్బతి రమేష్ కోమటి సుధాకర్, వాసవి చిరు వ్యాపారుల సంఘం మహిళ అధ్యక్షురాలు కనికిచర్ల రజిని కార్యదర్శి లక్ష్మణ నగేష్, నాళ్ళ విజయ్ కుమార్ జల్లా రాధాకృష్ణ మరియు చిరు ఆర్య వైశ్య వ్యాపారులుకోమటిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు

## రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి



నస్పూర్, మే 15, ప్రజాపాలన ప్రతినిధి : గనిలో రక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిని సందర్శించి, ఓబీ వెలికితీత, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు సంబంధించి ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తమ రెడ్డి, మేనేజర్ జనార్ధన్ లతో రివ్యూ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ గనిలో రవాణా వ్యవస్థకు సంబంధించిన, రక్షణ కోసం తీసుకుంటున్న రక్షణ చర్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. వీలైనంత ఎక్కువ బొగ్గు ఉత్పత్తి చేస్తూ, ఉత్పత్తి చేసిన బొగ్గును వినియోగదారులకు వీలైనంత తొందరగా రవాణా చేయాలని, నాణ్యమైన బొగ్గు రవాణా చేయడం వల్ల సంస్థ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాల వినియోగము చేస్తూ వాటి నుండి ఎక్కువ బొగ్గును తీయడానికి ప్రతి ఒక్క ఉద్యోగి ప్రయత్నించాలని సూచించారు. భారీ యంత్రాల మరమ్మతులకు సంబంధించిన అంశాలపైన కూడా దృష్టి సారించి వాటి వినియోగం సరైన మార్గంలో చేసుకోవాలని సూచించారు.

## షేక్ మహమ్మద్ అలీ పార్థివదేహానికి పలువురు నివాళులు



మధిర మే 14 ప్రజాపాలన ప్రతినిధిసీనియర్ కాంగ్రెస్ నాయకులు ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అలీ పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్‌లి ఖమ్మం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిజావిద్మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిశోర్‌లి మరియు కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,అద్దంకి రవి,పారుపల్లి విజయకుమార్ తలుపుల వెంకటేశ్వర్లు,నిడమనూరి వంశీ, జహంగీర్, ఆది మూలంశ్రీనివాసరావు,కోటనాగరాజు,మొదలగువారు పాల్గొన్నారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు లిషేక్ మహమ్మద్ అలీలి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిపువాళ్ళ దుర్గాప్రసాద్‌లి ఖమ్మం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిజావిద్.మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిశోర్‌లి మరియు కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,అద్దంకి రవి,పారుపల్లి విజయకుమార్ తలుపుల వెంకటేశ్వర్లు,నిడమనూరి వంశీ, జహంగీర్, ఆది మూలం శ్రీనివాసరావు,కోట నాగరాజు,మొదలగువారు పాల్గొన్నారు...

## వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో 24 గంటల నిరంతర భజన



మంచిర్యాల బ్యూరో, మే15, ప్రజాపాలన : మంచిర్యాల వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో స్థానిక విశ్వనాథ స్వామి కాలక్షేప మండపంలో 24 గంటల ఎక్కాహం అఖండ భజన ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో మంచిర్యాల విశ్వనాథ స్వామి ఆలయంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో నెల రోజుల వైశాఖ మాసం అమ్మవారి ఉత్సవాలలో భాగంగా బెల్లంపల్లి భజన బృందం వారిచే 24 గంటల భజన కార్యక్రమాన్ని వాసవి క్లబ్ ల సంయుక్త సౌజన్యంతో ఎక్కహం భజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ భజన సోమవారం రోజున ఉదయం 10 గంటలకు పరిసమాప్తి అవుతుంది. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్స్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు ముక్తా శ్రీనివాస్, రేణికుంట్ల శ్రీనివాస్, గవర్నర్ బాల సంతోష్, కార్యదర్శి బోనగిరి వేణుగోపాల్, కోశాధికారి పుల్లూరి బాల మోహన్, రీజియన్ ఛైర్మన్ పుత్తూరి రమేష్, కార్యదర్శి నాగిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్, వాసవిక్లబ్ అధ్యక్షుడు కేశెట్టి వంశీకృష్ణ, కార్యదర్శి నలుమాసు ప్రవీణ్, యూత్ క్లబ్ అధ్యక్షుడు మల్యాల యోగేశ్వర్, కోశాధికారి బోనగిరి సాయి , మాజీ అధ్యక్షుడు పాత సాయి సూరజ్, కపుల్స్ అధ్యక్షులు గడ్డం రమాదేవి రమేష్, కోశాధికారి బజ్జూరి శ్రీవాణి శ్రీనివాస్, బెల్లంపల్లి భజన బృందం సభ్యులు చిలువేరు దయాకర్ వాసవిక్లబ్ ల సభ్యులు పాల్గొన్నారు.

## నూతన కళాకారులతో "సం"ఘర్షణ







హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ) :నూతన కళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా వెంకట సాయి క్రియేషన్స్ పతాకంపై "సం"ఘర్షణ వెబ్ సిరీస్ ను తెరకెక్కిస్తున్నట్లు నిర్మాత మురలీమోహన్ తెలిపారు. ఆదివారం వెంకట సాయి క్రియేషన్స్ బ్యానర్ పై మగువ ఫేమ్ సురేష్ బాబు, గీతాలి సింగ్ రాజ్ పుత్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కిస్తున్న సంఘర్షణ వెబ్ సిరీస్ ముహూర్తం షాట్ ను 90 ఎం.ఎల్ దర్శకులు శేఖర్ రెడ్డి, తెలంగాణ స్టేట్ చెస్ సెక్రటరీ కే ఎస్ ప్రసాద్ లు అతిథిగా హాజరై ప్రారంభించారు.. అనంతరం రచయిత దర్శకులు సతీష్ ,రాఘవ రాజులు మాట్లాడుతూ.. సస్పెన్స్ త్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో ఈ సిరీస్ ను చిత్రీకరించడం జరిగిందని తెలిపారు. ఒక రా ఏజెంట్ తన చుట్టూ అల్లిన వల ను ఎలా చేస్తాడు అనే అంశంతో ఈ సిరీస్ ను చిత్రీకరించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ఈ సిరి చిత్రీకరణను పూర్తి చేసి అన్ని ఓటీటీ ప్లాట్ఫామ్ లలో విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఓపి వంశీ, కో డైరెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి మే 07:ఈరోజు కోడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో దోమ మండలం లోని రాకొండ గ్రామంలో రేపు సాయంత్రం 6 గంటలకు అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఉంటుంది కావున ప్రతి ఒక్కరు కూడా కొడంగల్ తాలూకా లోని ప్రజాస్వామ్యవాదులు అభ్యుదయ భావాలు గల వ్యక్తులు మేధావులు ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ ప్రజాసంఘాల నాయకులు ఇట్టి కార్యక్రమానికి అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని అంబేద్కర్ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు దస్ తప్పా అశోకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సెక్రెటరీ ఎం వెంకటయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుల పోరాట సమితి అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బస్వేశ్వర జయంతి



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి మే 03: నందిగామ గ్రామంలో సర్పంచ్ సావిత్రమ్మ సాయిలు, డైరెక్టర్ వినోద్ కుమార్, ఆధ్వర్యంలో బసవేశ్వరుని జయంతితో పాటు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి వేడుకలు జరుపుకోకొపోవడం జరిగింది కార్యక్రమంలో , సాయప్ప,జి రాములు, మక్బూల్, పెద్ద క్రృష్ణయ్యగౌడ్, చిన్న క్రృష్ణయ్యగౌడ్, పింజరి బాబు, మజీద్, సి భీమయ్య, సి రాములు ,ఆశప్ప , అబ్దుల్ రైమత్,శబిర్,%ఎం% యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ విద్యార్థులకు అంబేద్కర్ సంఘం చేయూత



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి మే 15: బొమ్రాస్‌పేట: మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామానికి, కడంపల్లి కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థులు అనాధలుగా మారడంతో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఉదార స్వభావం స్పందించి విద్యార్థులను ఆదుకునేందుకు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. సంఘ సభ్యులు అంతా వ్యక్తిగతంగా విరాళాలు సేకరించారు. పోగు చేసుకున్న రూపాయలు 19,000 ఆర్థిక సాయంను ఆదివారం అనాధ విద్యార్థినులు అక్క తమ్ముడు అయిన గడ్డంపల్లి వెన్నెల, వంశీలకు అందించారు. అలాగే విలేకరి అంజిలప్ప, మాజీ ఉప సర్పంచ్ చంద్రప్ప రూపాయలు 2000 అందజేశారు. మొత్తం రూ 21,000 నగదును అందజేశారు.



## ఇలాంటి సినిమా ఇప్పట్లో రాదు: సునీల్



కమెడియన్ గా సునీల్ స్టార్ స్టేటస్ ను అందుకున్నాడు. బ్రహ్మానందం .. ఎమ్మెస్ వంటి వారు బరిలో ఉన్నప్పుడే తానేమిటనేది నిరూపించుకున్నాడు. ఆ తరువాత హీరోగాను తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. హీరోగా అవకాశాలు తగ్గిన తరువాత మళ్లీ కమెడియన్ గా బిజీ కావడానికి ప్రయత్నిస్తూ వచ్చాడు. ఈ లోగా చేతికి అందిన విలక్షణమైన పాత్రలను సైతం చేసి శభాష్ అనిపించుకున్నాడు. నెగెటివ్ షేడ్స్ కలిగిన పాత్రలను సైతం సునీల్ గొప్పగా చేయగలడని నిరూపించుకున్నాడు. అలాంటి సునీల్ తాజా చిత్రంగా 'ఎఫ్ 3' ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాను గురించి సునీల్ మాట్లాడుతూ .. "నాకు చాలా ఇష్టమైన దర్శకులలో అనిల్ ఒకరు. తనతో వర్క్ చేసేటప్పుడు ఏ రకమైన టెన్షన్ ఉండదు. ఆర్టిస్ట్ టైమింగ్ కి తగినట్టుగా చెప్పడం ఆయన స్పెషాలిటీ. యాక్షన్ .. కామెడీ ఇలా ఏదైనా తాను అద్భుతంగా తీయగలడు. ఈ సినిమాలో ఎంతో మంది ఆర్టిస్టులు ఉన్నారు .. అయినా ఎవరికీ ఎలాంటి టెన్షన్ లేదు .. ఇబ్బంది లేదు. మళ్లీ ఆయనతో కలిసి ఎప్పుడు చేస్తానా అని ఎదురుచూసేంతగా చేస్తాడు. వెంకటేశ్ గారి కామెడీ టైమింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. ఆయనతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం మొత్తం 16 కారవాన్లు ఉండేవి. చూడటానికి ఒక బస్ డిపోలా ఉండేది. దీనిని బట్టి ఎంతమంది ఆర్టిస్టుల ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ మధ్య కాలంలో ఇంతమంది ఆర్టిస్టులను పెట్టి .. ఇంతటి ఫన్ ను అందించే సినిమా ఇప్పట్లో రాదు. ఈ విషయంలో ఎలాంటి డౌట్ లేదు. చాలా కాలం తరువాత ఇక పూర్తిస్థాయి కామెడీ రోల్ చేశాను. అందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి ఒక అవకాశాన్ని ఇచ్చిన దిల్ రాజుగారికి .. అనిల్ రావిపూడి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కోవిడ్ కారణంగా అంతా కూడా చాలా ఇబ్బందికర పరిస్థితులను చూశారు. రెండేళ్ల పాటు సరైన ఎంటర్టైన్మెంట్ ను పొందలేకపోయారు. అలాంటివాళ్లందరికీ ఈ సినిమా నాన్ స్టాప్ ఎంటర్ టైన్మెంట్ ను అందిస్తుంది. అందుకు నేను గ్యారెంటీ ఇస్తున్నాను. ఈ సినిమా మొదటి నుంచి చివరి వరకూ నేను ఉంటాను. చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేశాను. ఎవరికివారు ఈ సినిమాలో అద్భుతంగా చేశారు. ఈ నెల 27వ తేదీన ఈ సినిమా భారీ స్థాయిలో విడుదలవుతుంది. తప్పకుండా చూసి ఎంజాయ్ చేయండి"అని చెప్పుకొచ్చాడు.

## సర్కారు వారి పాట" సక్సెస్ మీట్ వేదిక మార్పు!





సూపర్ స్టార్ మహేష్ హీరోగా నటించిన లేటెస్ట్ మాస్ బ్లాక్ బస్టర్ సినిమా "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కించిన ఈ చిత్రం రీసెంట్ గా విడుదల అయ్యి భారీ వసూళ్లతో బాక్సాఫీస్ ని షేక్ చేస్తుంది. మరి ఇదిలా ఉండగా ఈ సినిమా భారీ విజయం అందుకోవడంతో మేకర్స్ ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ వేడుకలని విజయవాడలో చేస్తున్నట్టుగా నిన్న అనౌన్స్ చేశారు. అయితే ఇప్పుడు మళ్ళీ ఈ వేడుకల వేదికని మార్చినట్టుగా మేకర్స్ తెలిపారు. కర్నూల్ ఎస్ టి బి సి కాలేజ్ గ్రౌండ్స్ లో అదే మే 16న సాయంత్రం 5 గంటల నుంచి స్టార్ట్ చేస్తున్నట్టుగా క్లారిటీ ఇచ్చారు. దీనితో అభిమానులు అయితే ఇది గమనించాలి. ఇక ఈ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించగా థమన్ సంగీతం అందించాడు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు,

## థియేటర్లని రౌండప్ చేస్తున్న నమ్రత?



సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా నటించిన సర్కారువారి పాట ఇటీవల రిలీజ్ డివైడ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. మహేష్ ఇమేజ్ తో భారీ ఓపెనింగ్స్ వచ్చాయి. రెండు మూడు రోజుల పాటు సూపర్ స్టార్ దూకుడు బాగానే కనిపించింది. అయితే ఇప్పుడా వేగం తగ్గింది. డివైడ్ టాక్ ప్యాక్టర్ ఇప్పుడు సినిమాకు ప్రతికూల వాతావరణాన్ని క్రియేట్ చేస్తుందని ప్రచారం సాగుతుంది. ఆ సంగతి ల పక్కనబెడితే.. రిలీజ్ తర్వాత ఆ సినిమా ప్రచారం పనుల్ని మహేష్ సతీమణి నమ్రతా శిరోద్కర్ నెత్తిన వేసుకున్ను కనిపిస్తుంది. మాస్ పల్స్ కోసం నమ్రత బెనిఫిట్ ను భ్రమరాంబలో వీక్షించిన సంగతి తెలిసిందే. కొందరు టాలీవుడ్ సెలబ్రిటులు కూడా ఆ షోకి హాజరై తమ పీడ్ బ్యాక్ ఇచ్చారు. అయితే తాజాగా నమ్రత మరోసారి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సుదర్శన్ థియేటర్లో సినిమా చూసారు. ఆమెతో పాటు చిత్ర నిర్మాత..దర్శకుడు పరశురాం కూడా వెంట ఉన్నారు. షో అనంతరం కేక్ కటింగ్ సెలబ్రేషన్స్ లో పాల్గొన్నారు. ఇది నిజంగా నమ్రతకి కొత్త ఎక్స్ పీరియన్స్ అని చెప్పాలి. ఇప్పటి వరకూ నమ్రత సింగిల్ స్కీన్ థియేటర్ కి వచ్చి సినిమా చూసింది లేదు. మల్టీ ప్లెక్స్ షోలకు మాత్రమే హాజరయ్యేవారు. అదీ చాలా రేర్ గానే జరిగేది. అలాంటి నమ్రత తొలిసారి ఏకంగా రెండు సింగిల్ స్క్రీన్ థియేటర్లో అభిమానులతో కలిసి కూర్చుని సినిమా చూడటంతో ఎన్నో సందేహాలకు తావిస్తోంది. సినిమాకొచ్చిన డివైడ్ టాక్ ని కొంతైనా పాజిటివ్ గా తీసుకొచ్చే పనిలో భాగంగా ఇలా షోలకు హాజరవుతున్నారా? లేక మాస్ పల్స్ కోసవే ఇలా హాజరవుతున్నారా? ఈ రెండు గాక సినిమా వాటాదారి హెూదాలా ఇలా ప్రచారానికి సహకరిస్తున్నారా? అన్నది ఇంకొంత మంది సందేహం. కారణాలు ఏవైనా ఎప్పుడూ ఇంట్లోనే ఉండే నమ్రత సింగిల్ స్క్రీన్ థియేటర్ కి రావడం సర్వత్రా చర్చకొస్తుంది. అంతకు ముందు చిత్ర నిర్మాతలు పబ్ లో ఏర్పాటు చేసిన పార్టీకి కూడా నమ్రత హాజరయ్యారు. మరి నమ్రత ప్రజెన్స్ సినిమాకి ఎంత వరకూ హెల్ప్ అవుతుందన్నది చూడాలి. మహేష్ నిర్మాణ సంస్థ అయిన జీఎంబీ ప్రొడక్షన్స్ పై నిర్మాణం జరిగే సినిమా వనులన్నింటిని నమ్రత చూసుకుంటారు. ఓవైపు భార్య గా ఇంటి బాధ్యతలు నిర్వరిస్తూనే మంచి బిజినెస్ ఉమెన్ గాను నమ్రత మహేష్ కి సహకారం అందిస్తున్నారు.

## మహేశ్ మూవీలో ఛాన్స్ ఒక గిఫ్ట్ లాంటిది!



తమిళంలో దర్శకుడిగా .. రచయితగా .. నటుడిగా సముద్రఖనికి మంచి పేరు ఉంది. పాత్ర ఏదైనా ఎంతో సహజంగా ఒదిగిపోవడం ఆయన ప్రత్యేకత. బేస్ వాయిస్ ... రఫ్ లుక్ ఆయన విలనిజాన్ని మరో స్థాయికి తీసుకుని వెళుతున్నాయి. ఈ మధ్య కాలంలో ఆయన తెలుగులో ప్రతినాయకుడిగా బాగా ఫేమస్ అయ్యాడు. 'క్రాక్' .. ' అల వైకుంఠపురములో' సినిమాలతో పాటు రీసెంట్ గా వచ్చిన 'సర్కారివారి పాట' సినిమాలోను ఆయన విలనిజానికి నూటికి నూరు మార్కులు పడిపోయాయి. ఈ సినిమాలో రాజేంద్రనాథ్ గా ఆయన పోషించిన పాత్రకి ప్రశంసలు లభిస్తున్నాయి. తాజా ఇంటర్వ్యూలో సముద్రఖని మాట్లాడుతూ .. 'సర్కారివారి పాట' సినిమాలో విలన్ వేషం కోసం పరశురామ్ గారు చాలా మంది ఆర్టిస్టుల పేర్లను పరిశీలించాడట. అప్పుడు మహేశ్ బాబుగారు నా పేరును సూచించడం వలన నాకు అవకాశం వచ్చింది. మహేశ్ బాబుగారు సూపర్ స్టార్. ఆయనకి ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులు ఉన్నారు. అలాంటి ఒక సూపర్ స్టార్ నోటి నుంచి నా పేరు రావడం నేను చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నాను. మహేశ్ బాబు గారు చాలా గొప్ప ఆర్టిస్ట్. గతంలో నేను చేసిన 'మురారి' సినిమాను ఎన్ని సార్లు చూశానో నాకే తెలియదు. మహేశ్ బాబు సినిమాలను నేను తప్పకుండా చూస్తుంటాను. 'మహర్షి' .. 'భరత్ అనే నేను' సినిమాలను కూడా చాలాసార్లు చూశాను. ఆయన బాడీ లాంగ్వేజ్ .. డైలాగ్ డెలివరీ చాలా డిఫరెంట్ గా ఉంటాయి. ఈ సినిమా ఒప్పుకున్న తరువాత కూడా మహేశ్ బాబు సినిమాలను చూశాను. ఆయన తెరపై కనిపిస్తే ఆయనను మాత్రమే చూస్తుంటాను .. ఆ చుట్టుపక్కల ఏం జరుగుతుందనేది పట్టించుకోను. అలాంటి ఒక హీరో .. ఈ సినిమా కోసం నన్ను సిఫార్స్ చేయడం నిజంగా నాకు చాలా సంతోషాన్ని కలిగించే విషయం. ఈ సినిమాలో మహేశ్ బాబుగారి స్థాయికి తగినట్టుగా ఆయనకి ఎదురుగా నిలబడి యాక్ట్ చేయడమనేది అంత తేలికైన విషయమేం కాదు. మహేశ్ బాబుగారి సినిమాలో ఛాన్స్ రావడమనేది ఒక గిఫ్ట్ లాంటిది. అలాంటి ఒక గిఫ్ట్ ను నాకు ఇచ్చిన మహేశ్ బాబుగారికీ .. పరశురామ్ గారికి .. నిర్మాతలకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ఇంతవరకూ చాలా సినిమాల్లో చేశాను. ప్రతి సినిమాకి సంబంధించి కెమెరా ముందుకు వెళ్లిన దగ్గర నుంచి ఆ పాత్రను ఆడియన్స్ రిసీవ్ చేసుకునేవరకూ నేను టెన్షన్ పడుతూనే ఉంటాను. ఆర్టిస్ట్ కి ఆ టెన్షన్ ఉండటం కరెక్ట్ అనుకుంటాను నేను" అని చెప్పుకొచ్చారు.

## విశ్వనటుడితో ఫ్రేమ్ లో రజనీ-సూర్య- విజయ్!




విశ్వనటుడు కమల్ హాసన్ నటించిన సినిమా రిలీజై చాలా కాలమైంది. ఎట్టకేలకు తన అభిమానులను ఖుషీ చేసేందుకు అతడు దూసుకొస్తున్నాడు. ఫ్రేమ్ లో కనిపిస్తే అభిమానుల్లో కనిపించే ఎగ్జయిట్ మెంట్ వేరు. ఆయన నుంచి ఒక సినిమా వస్తోంది అంటే అందులో సంథింగ్ ఏదో కొత్తదనం ఉంటుందని ఆశిస్తారు. ఈసారి కూడా అలాంటి ప్రయత్నమే చేస్తున్నారు ఉలగనాయగన్ కమల్. తాజాగా కమల్ నటించిన విక్రమ్ రిలీజ్ కి రెడీ అవుతోంది. టీమ్ ప్రచారం పరంగా దూకుడు పెంచింది. తొలిగా ఆడియో ఆవిష్కరణ కార్యక్రమంలో ముగ్గురు అగ్ర హీరోలు పాల్గొంటారని టాక్ వినిపిస్తోంది. ఆ ముగ్గురు ఎవరు? అంటే.. చరజినీకాంత్ చకమల్ హాసన్ చసూర్య చవిజయ్ వేదికపై ఫ్రేమ్ లో కనిపించేందుకు ఆస్కారం ఉందని తెలిసింది. అలాగే విజయ్ సేతుపతి కూడా ఈవెంట్ కి విచ్చేయనున్నారని టాక్ వినిపిస్తోంది. ఈ వేదికపై శివానీ నారాయణన్ –అనిరుధ్ రవిచందర్ –లోకేష్ కనగరాజ్ లాంటి టాప్ టెక్నీషియన్స్ ఉంటారు. దాదాపు 4 సంవత్సరాల తర్వాత యూనివర్సల్ హీరో కమల్ హాసన్ తెరపై కనిపించనుండడంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. ఉలగనాయగన్ కమల్ అభిమానులు దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సేతుపతి–ఫహద్ ఫాసిల్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇది యాక్షన్ థ్రిల్లర్. ఈ ఆదివారం నాడు గ్రాండ్ ఆడియో లాంచ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. మ్యూజిక్ రిలీజ్ ఈవెంట్ ని ఇండస్ట్రీలోని టాప్ స్టార్స్ హాజరుకానుండంతో టీమ్ పెద్ద రేంజులో వేడుకగా నిర్వహిస్తోంది. లోకేష్ కనగరాజ్ వాస్తవంగా కమల్ హాసన్ కి వీరాభిమాని. అందుకే అతను విక్రమ్ రూపంలో తన బెస్ట్ ను అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆడియో లాంచ్ లో కమల్ తో పాటు సూపర్ స్టార్ రజనీకాంత్–దళపతి విజయ్– సూర్య ఒకే ఫ్రేమ్ లో కనిపించాలని అతడు భావించాడట. ఇలాంటి ఒక అరుదైన దృశ్యం కోసం అతడిలానే అభిమానులూ ఆసక్తిగా వేచి చూస్తున్నారు. ఆదివారం సాయంత్రం నెహ్రూ స్టేడియంలో ఈ కార్యక్రమం జరగనుంది. విక్రమ్ చిత్రంలో సూర్య అతిధి పాత్రలో నటిస్తున్నట్లు కూడా గుగుసలు వినిపిస్తున్నాయి. కాబట్టి ఈ కార్యక్రమానికి సూర్య హాజరయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇదిలా ఉంటే విక్రమ్ తర్వాత మరోసారి దళపతి విజయ్ ని డైరెక్ట్ చేయడానికి లోకేష్ సిద్ధంగా ఉన్న సంగతి మనకు తెలిసిందే. ఈ వేడుకకు దర్శకుడు లోకేష్ స్వయంగా విజయ్ ని ఆహ్వానించారని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అలాగే దళపతి 66 షూటింగ్ లో బిజీగా ఉన్నప్పటికీ విజయ్ం 'విక్రవ్ం' మ్యూజిక్ విడుదల వేడుకకు వస్తారని భావిస్తున్నారు. ఈ ఈవెంట్ లో విజయ్ – లోకేష్ 'దళపతి 67'ని అధికారికంగా ప్రకటిస్తారని ఊహాగానాలు కూడా సాగుతున్నాయి. మరోవైపు సూపర్ స్టార్ రజనీకాంత్ కమల్ హాసన్ కు అత్యంత సన్నిహితుడు. అతను ఆడియో లాంచ్ లో పాల్గొంటాడని అంచనాలు ఉన్నాయి. వీటన్నిటినీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. గతంలో కమల్ నిర్మాతగా లోకేష్ దర్శకత్వంలో రజనీ నటించాల్సి ఉండగా అది వీలుపడలేదు. అయితే విజయ్ తో 'దళపతి 67' స్క్రిప్ట్ ను లోకేష్ డైరెక్ట్ చేస్తున్నాడనేది సంచలనంగా మారింది. ఈ విషయమై చిత్రబృందం నుండి అధికారిక వివరాలు వెలువడ్డాయి. యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ చిత్రంలో విజయ్ సేతుపతి– ఫహద్ ఫాజిల్ పాత్రలు యూనిక్ గా అలరించనున్నాయని సమాచారం. విక్రమ్ చిత్రాన్ని కమల్ హాసన్ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తోంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989